వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 12, జనవరి 2026 16 పేజీలు



# సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ..
# ఆత్మగౌరవ ప్రతీక

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2 లో..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**

సమ్మక్క-సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదని, ఇది తెలంగాణ గుండె చప్పుడు,ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సాయంత్రం మేడారంలో జాతర ఏర్పాట్లపై మంత్రులతో కలిసి సమీక్షి ంచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మేడారం మహాజాతర నిర్వహణ కోసం ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.251 కోట్లు ఖర్చు చేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందులో రూ.150 కోట్లు జాతర నిర్వహణకు,రూ.101 కోట్లు శాశ్వత దేవాలయ నిర్మాణ పనులకు కేటాయించినట్లు వివరించారు.గత



ప్రభుత్వాల కంటే తమ ప్రభుత్వం జాతరకు అత్యధిక నిధులు వెచ్చిస్తోందన్నారు.ప్రస్తుతం జాతర పనులు సుమారు 85 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పూర్తి చేసిన పనులకు 24 గంటల్లో బిల్లులు



2 లో..

# ఖో ఖో, కబడ్డీ క్రీడలకు..
# ప్రభుత్వం ప్రోత్సాహం

**గ్రామీణ యువత క్రీడల వైపు మళ్లింపు**

**నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి**

హన్మకొండ బ్యూరో.జనవరి 11.(ప్రభాతవార్త)

ఖో ఖో, కబడ్డీ క్రీడల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు మళ్లింపు చేస్తున్నారని, దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. ఆదివారం సాయంత్రం హన్మకొండ జిల్లా కేంద్రంలో నీ ఖాజీపేట రైల్వే స్టేషన్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో 58వ నేషనల్ ఖో ఖో ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంబించారు.. గత ప్రభుత్వం క్రీడలను పట్టించు కాలేదని వారు అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడల వైపు మళ్లించాలని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 79 ఖో ఖో జట్లు దాదాపు 1500 మంది క్రీడా కారులు




2 లో..

# పురపాలిక
# "చేతి" కందేనా...!

**భూపాలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం అవుతుందా.**

**గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్క కౌన్సిలర్ గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ**

**ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధానపార్టీల ఎత్తులు**

**రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీదే భూపాలపల్లి చైర్మెన్ పీఠం...**

**అధికారపార్టీని కలవరపాటుకు గురిచేస్తున్న ఇంటెలిజెన్స్ సర్వే**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 11

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అయిన భూపాలపల్లి చైర్మెన్ పీఠం కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుంది. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ గిరి చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న హస్తం పార్టీ..... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్న సందర్భంను సానుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

## సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

(మొదటి పేజీ తరువాయి..)

మంజూరు చేస్తున్నామని తెలిపారు. సమ్మక్క-సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే లక్ష్యంతో శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.18న మేడారంలో సీఎం పర్యటన..కేబినెట్ సమావేశం.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నారని, ఆ సందర్భంగా అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మంత్రి సీతక్క అనుక్షణం జాతర అభివృద్ధి పనులు పర్యవేక్షణ.మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారానికి ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకుంటున్నాయని తెలిపారు. ఆదివారం ఒక్కరోజే సుమారు 5 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని చెప్పారు. జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.క్రౌడ్ కంట్రోల్‌కు ఆధునిక సాంకేతికత.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.జాతర సమయంలో తొక్కిసలాట వంటి ప్రమాదాలు జరగకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో క్రౌడ్ కంట్రోల్ ఆధారిత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కోర్ ఏరియాను 32 వేల చదరపు అడుగుల నుంచి 54 వేల చదరపు అడుగులకు విస్తరించారు. ఒకేసారి దర్శనం చేసే భక్తుల సంఖ్యను 3 వేల నుంచి 8 వేల మందికి పెంచారు.4 మీడియా వాచ్ టవర్లు, 8 గేట్లతో ప్రాకారం ఏర్పాటు చేశారు.13 వేల మంది పోలీసులతో బందోబస్తుజిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్.మేడారం జాతరలో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి విస్తృతంగా పోలీస్ బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.13 వేల మంది పోలీస్ సిబ్బంది,480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్లు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘాఏర్పాటు చేశారు.

## సంక్రాంతి వెళ్తున్నారా? జాగ్రత్త.. దొంగలు పడొచ్చు!

### ప్రజలకు ఇల్లందు సీఐ టి. సురేష్ కీలక సూచనలు

**ఇల్లందు, జనవరి 11, ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ వేళ ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో ఇళ్ల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) టి. సురేష్ సూచించారు. పండుగ సెలవుల నేపథ్యంలో పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల కోసం పలు భద్రతా సూచనలు చేశారు. విలువైవస్తువులు,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తమ వద్ద ఉన్న విలువైన బంగారు నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి.వీలైనంత వరకు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చు. సమాచారం అందించండి మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పొరుగువారి సాయం ఊరికి వెళ్లేటప్పుడు నమ్మకస్తులైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, అప్పుడప్పుడు మీ ఇంటిని గమనిస్తూ ఉండమని కోరాలి.పోలీస్ నిఘా ఉధృతంపండుగ సీజన్‌లో చోరీల నివారణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఐ తెలిపారు. "పట్టణాలు, గ్రామాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశాం. తాళం వేసి ఉన్న ఇళ్లపై మా సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచుతారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఖో ఖో, కబడ్డీ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం...

(మొదటి పేజీ తరువాయి..)



పాల్గొనగా ఆదివారం సాయంత్రం టెస్ట్ మ్యాచ్ మ్యాచ్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ గోవింద శర్మ, రాష్ట్ర క్రీడల శాఖ అడ్వైసర్ జితేందర్ రెడ్డి, ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఫైనల్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే లు దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ సభ్యులు సుదర్శన్ విఠల్, ఉట్నూర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి వరంగల్ జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ డెవలప్ మెంట్ కోసం ఒక కోటి యాభై లక్షల రూపాయలు విడుదల చేయాలని కోరగా మంత్రి వాకాటి శ్రీహరి వెంటనే స్పందించి సరిఅయిన ప్రణాళిక రూపొందించాలని వెంటనే మంజూరి చేస్తాన్ని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు మళ్లించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వారిని ప్రోత్సాహం ఇచ్చి నేషనల్ స్పోర్ట్స్ ఆడే విధంగా తయారు చేస్తున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.

## పురపాలిక "చేతి" కందేనా...!

(మొదటి పేజీ తరువాయి..)



పంచాయితీ ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఇచ్చిన ఝలక్ నుంచి తెరుకోని మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రయత్నం చేస్తుంది. 2012 సంవత్సరం మున్సిపాలిటీగా ఏర్పాటు అయిన భూపాలపల్లిలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీయే గెలుపుపొందుతుంది. అదే సాంప్రదాయంను కొనసాగించి ఈసారి మున్సిపాలిటీ గెలుచుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీతో పాటు బలంగా ఉన్న బీఆర్ఎస్ తన స్థానంను కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు బిజెపి సైతం పట్టణ ఓటర్లు తమవైపు ఉంటారానే ఆశతో ఉంది.

### చేతికి చిక్కేనా

భూపాలపల్లి మున్సిపాలిటీ పీఠంపై హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ఊవ్విళ్లురుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేజర్ గ్రామపంచాయితీగా ఉన్న భూపాలపల్లి 2012 సంవత్సరంలో 20 వార్డులతో మున్సిపాలిటీగా ఏర్పాటు అయ్యింది. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ పార్టీ బిజెపితో కలిసి అధికారం పంచుకొని ఛైర్మెన్ స్థానంను కైవసం చేసుకుంది. 20 వార్డులు కాస్త 2019 సంవత్సరంలో 30 మునిసిపాలిటీ వార్డులుగా విభజించబడ్డాయి. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సింగిల్ గా 23 స్థానాలు గెలుచుకొని ఛైర్మన్ పీఠం గెలుచుకుంది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, వామపక్షాలు కలిసి పోటిచేసి 5 స్థానాల్లో గెలువగా, ఒకరు బిజెపి నుంచి మరోకరు స్వతంత్రంగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటంటే ఒక్క స్థానం గెలుచుకోలేక పోయింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో పాటు అధికారపార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండటంతో భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని ఆపార్టీ ఆశిస్తుంది. మరోవైపు భూపాలపల్లి మున్సిపాలిటీ ఏర్పాటు అయిన నాటి నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీయే చైర్మెన్‌గా ఉండటం వంటి కారణాలను చూపిస్తూ మునిసిపాలిటీ పీఠం తమదే అనే భావనలో హస్తం పార్టీ నేతలున్నారు.

### రూరల్‌కు భిన్నంగా తీర్పు ఉండేనా

ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ఓటర్లు ఝలక్ ఇచ్చారు. ప్రధానం భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీకి కొంతమేర ఓటర్లు షాక్ ఇచ్చినట్లే చెప్పోచ్చు. జిల్లా పరిధిలోని భూపాలపల్లి నియోజకవర్గంలో 157 గ్రామపంచాయితీ స్థానాల్లో అధికారపార్టీ బలపర్చిన అభ్యర్థులు 90 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీఆర్ఎస్ 53 చోట్ల, బిజెపి 5 చోట్ల, ఇతరులు 9 చోట్ల గెలుపొందారు. మరి ముఖ్యంగా భూపాలపల్లి మునిసిపాలిటీ అనుకొని ఉన్న చాలా గ్రామాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. భూపాలపల్లి మండలంలోని 26 గ్రామాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు 11 స్థానాలు గెలుచుకుంటే, బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు 14 స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టారు. మరోవైపు రూరల్ తీర్పు ఎలా ఉన్న పట్టణంలో అధికంగా ఉన్న సింగరేణి కార్మిక కుటుంబాలు హస్తంవైపు నిలిచే అవకాశాలు ఉన్నాయి. మరి పట్టణ ఓటర్ల తీర్పు....రూరల్ ఓటర్ల తీర్పుకు భిన్నంగా ఉంటుందో లేదో రూరల్ ఓటర్లను అనుసరిస్తారో చూడాలి

### అడుగు ముందుకు పడని హామీలు

భూపాలపల్లి పట్టణవాసులు ఆశించిన విధంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి అడుగులు పడటం లేదనే వాదన చాలా మంది ఓటర్లల్లో వ్యక్తం అవుతుంది. రోజురోజుకు విస్తరిస్తున్న భూపాలపల్లి పట్టణంలో కల్పించాల్సిన మౌలికవసతుల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందనే విమర్శలు విపక్షాలు ప్రధానంగా చేస్తున్నాయి. మునిసిపాలిటీ నడిబొడ్డున ఉన్న లారీల అడ్డాను మున్సిపాలిటీ బయట ఏర్పాటుచేస్తామన్న హామీని పట్టించుకున్న నాధుడే కనిపించడం లేదు. పరిశ్రామికంగా దినదినభృద్ధి చెందుతున్న జిల్లాకు వచ్చే వాహనాల సంఖ్య రోజురోజుకు అధికం అవుతుంది. ఇసుకలారీలతో పట్టణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారు. మహారాష్ట్ర, చతీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న జిల్లా మీదుగా రోజు భారీ స్థాయిలో వాహనాలు వెలుతున్నాయి. పట్టణ ప్రజల ఇబ్బందుల తొలగించేందుకు బైపాస్ నిర్మాణం చేపడుతాం అని చెప్పిన పాలకుల హామీలు ఇంకా ఆచరణలో ఉన్నాయి తప్ప అమలులోకి రావడం లేదు. పట్టణ సుందరీకరణ, పార్కుల నిర్మాణం, స్టేడియం వంటి హామీలు ఇంకా అమల్లోకి రాలేదు. ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కులపై ప్రశ్నిస్తారో లేక ప్రలోభాలకు గురై పార్టీల చేతుల్లో బంధీలు అవుతారో చూడాలి.

### భయపెడుతున్న సర్వే

మునిసిపాలిటీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల నిర్వహించిన ఓ సర్వే అధికారపార్టీ నేతలకు బయపెడుతున్నట్లు సమాచారం. పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన హామీలు అమలుకావడం లేదనే భావనలో చాలా మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఇదే విషయం ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేటతెల్లం అయినట్లు సమాచారం. ఛైర్మెన్ పీఠంకు చేరుకోవడం కష్టంగానే ఉన్నట్లు సర్వేలే తేలడంతో పరిస్థితిని చక్కదిద్దుకునే పనుల్లో అధికారపార్టీ నేతలు ఉన్నట్లు సమాచారం. ఎలాగైన ఛైర్మెన్ స్థానం కాంగ్రెస్ గెలుచుకునేలా వ్యహాలు రచిస్తున్నట్లు సమాచారం. ప్రైవేటు ఏజేన్సీచేసిన సర్వేతో పాటు స్థానికంగా వార్డుల్లో ఉన్న పరిస్థితిని పార్టీ ముఖ్యనేతలు వాకబు చేస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు ఇంటెలిజెన్స్ నివేదికలు కుడా ఛైర్మెన్ గిరి కాంగ్రెస్‌కు కష్టమే అన్న విధంగా ఉన్నట్లు సమాచారం. సర్వేలు, నివేదికలకు ఓటర్లు చెక్‌పెడుతారో.. లేక సర్వేల్లో చెప్పిన విధంగా అధికారపార్టీకి హ్యాండ్ ఇస్తారానేది రానున్న మున్సిపాలిటీ ఎన్నికలే తేల్చాలి.

## కరుణాకర్ గౌడ్‌ను సన్మానించి గ్రామస్తులు



**చండూరు రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:**
చండూరు మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్‌ను నేర్మట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండాపురం సర్పంచ్ కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఎల్లప్పుడు ప్రజల కొరకు, ప్రజల వెన్నంటే ఉంటూ గ్రామ అభివృద్ధికి దోహద పడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, కొండాపురం మాజీ ఉప సర్పంచ్ గిరి లింగస్వామి, గిరి శివ, నేర్మటవార్డు సభ్యులు జెర్రిపోతుల ధనంజయ, బురకల రాజ్ కుమార్, గ్రామస్తులు నాగిళ్ల లక్ష్మయ్య, బురుకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...



**చండూరు, జనవరి 11, ప్రభాతవార్త:**
చండూరు మున్సిపాలిటీని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 10వార్డులు ఉండగా, 20 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించబడినట్లు తెలిపారు. ఇప్పటివరకు 128 అభ్యంతరాలు అందినట్లు గమనించి, అవి ఏ విధంగా పరిష్కరించబడతాయో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యంతరాలు తెలిపిన వారిని పరిగణలోకి తీసుకుని, వాటిని నిర్దిష్ట ప్రొఫార్మాలో నమోదు చేయడం అవసరమని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణ లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎల్ మల్లేశం, వార్డు అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న లేగదూడల వాహనం పట్టివేత

**కొండమల్లేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లిలో అక్రమంగా లేగదూడలను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలో హైదరాబాద్ రోడ్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనంను చెక్ చేయగా అందులో 5 మగ దూడలు, 2 ఆడ దూడలు కనిపించాయని, వాటికి నీరు, ఆహారం పెట్టకుండా ఒకదానిమీద ఒకటి వేసి క్రూరంగా తీసుకెళ్తున్న డ్రైవర్ అయిన మాడుగులకు చెందిన పందుల సాంబశివతోపాటు పశువుల ఓనర్ అయిన మాల్‌కు చెందిన ఉమేష్‌పై కేసు నమోదు చేసి, ఏడు దూడలను వాటి సంరక్షణకోసం గోశాలకు పంపినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2002-03 పూర్వ విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం పడమటి కేశవాపూర్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా తమకు విద్యను బోధించిన గురువులను ముందుగా సన్మానించారు. అనంతరం నాటి తమ పదో తరగతి బ్యాచ్ హెడ్మాస్టర్ ఐలయ్య, ప్రొఫెసర్ బాలరాజు గౌడ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర రావు, భాస్కర్, లింగం , శాలిని, తోపాటు పాఠశాల సిబ్బందికి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈసందర్భంగా గురువుల నుండి ఆశీస్సులు తీసుకున్నారు. అప్పట్లో జరిగిన గత జ్ఞాపకాల సన్నివేశాలను గుర్తుచేసుకున్నారు. ప్రతీఒక్కరూ ఉన్నతస్థాయిలో స్థిరపడి ఉన్నామని దీనికికారణం ఆరోజుల్లో గురువులు నేర్పిన క్రమశిక్షణే అన్ని కొనియాడారు. పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులలో పడమటి కేశపూర్ సర్పంచిగా గిద్దెలరమేష్, గత సర్పంచిగా చేశారని, ప్రస్తుతం మన్సాన్‌పల్లి సర్పంచ్‌గా గీస సందీప్, సర్పంచ్‌గా గెలుపు పొందడంపట్ల అభినందించారు. అనంతరం సమిష్టిగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్వవిద్యార్థులు కార్యనిర్వాహకులు మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గీస సందీప్, గౌతసంతోష్, మహేందర్, నవీన్, ఉషారాణి, ఉమారాణి, విమల, సరిత, లలిత వీరితో పాటుగా 40మంది మేరకు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గీస సందీప్‌కు సన్మానం



**బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :**
మన్‌సాన్‌పల్లి సర్పంచ్ గీస సందీప్‌ను సన్మానం చేశారు. ఆదివారం పడమటికేశ్వపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2002-03 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన గిస సందీప్ మన్‌సాన్‌పల్లి గ్రామసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా 2002-03 పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శాలువకప్పి సన్మానించారు.

## ఘనంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

**కథలాపూర్ ప్రభాతవార్త**
కథలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో వేద మంత్రోచ్చారణాలతో, భక్తుల కోలహాల మధ్య స్థానిక పురోహితులు వెంకటేష్, లచ్చయ్య లు గోదా రంగనాయకుల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణం గోదాదేవి భక్తికి రంగనాథుడితో ఆమెకున్న ఏకత్వానికి ప్రతీక అని తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన అభివృద్ధి సమితి సభ్యులు భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రావు, కోశాధికారి కల్లెద ప్రసాద్, శేఖర్, అంజయ్య, అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఎంఐఎం కోరుట్ల తన సత్తా చాటుతుంది

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎం.ఐ.ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల ప్రజాసేవ కార్యక్రమాలు చేయాలని జిల్లా అధ్యక్షులు ఖాజా లియాఖత్ అలీ మొహ్సిన్ అన్నారు. ఎన్నికల్లో ఎం.ఐ.ఎం పార్టీ కోరుట్ల తన సత్తా చాటుతుందని అలాగే ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెల్పొందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుపుతూ కొద్ది ఎం.ఐ.ఎం కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పార్టీ అభ్యర్థులను గెల్పొందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.




## ఓసీల సింహగర్జన సభకు బయలుదేరిన ఓసీ నాయకులు



**తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :**
హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే ఓసీల సింహగర్జన బహిరంగసభకు తరిగొప్పుల మండలకేంద్రం నుండి ఓసి జేఏసీ నాయకులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో పింగళి జగన్‌మోహన్ రెడ్డి, ముద్దసాని వెంకటరెడ్డి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పింగళి వేణుగోపాల్‌రెడ్డి, దిడిగం కనకయ్య, బెజిగం లక్ష్మీనారాయణ, బెజీగం రాజు, పింగిలి ఇంద్రారెడ్డి, మినుకూరి జైపాల్‌రెడ్డి, ఏడెల్లి శ్రావణ్‌రెడ్డి, అర్జుల అరుణ్‌రెడ్డి, భీమ్‌రెడ్డి నరేందర్‌రెడ్డి, నాగబండి హరీష్ తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికుడి ఆత్మహత్య

**బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :**



ఆర్థిక ఇబ్బందులతో చేనేత కార్మికుడు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన బచ్చన్నపేట మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య లావణ్య తెలిపిన వివర ప్రకారం యాదాద్రి జిల్లా ఆలేరు మండలం ఆలేరు గ్రామానికి చెందిన చిట్టిమల్ల శివకృష్ణ(43) చేనేత వృత్తి చేసుకొని బ్రతికేవారు. ఆలేరులో చేనేరు వృత్తి పని లేక ఆర్థిక ఇబ్బందులు ఉండడంవల్ల గత ఆరు నెలలుగా మృతుడిభార్య చిట్టిమల్ల లావణ్య తల్లి గ్రామమైన బచ్చన్నపేటలో నివసిస్తూ ఉండగా ఆదివారం మధ్యాహ్నం చేనేత వృత్తి పని లేక ఆర్థిక ఇబ్బందులతో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ హమీద్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్రాంతి పండుగకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎస్ఐ నవీన్‌కుమార్



**చిల్పూర్, జనవరి 11 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల బస్‌స్టాప్ వద్ద స్థానిక చిల్పూరు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ ఆదివారం గ్రామల ప్రజలకు ముందస్తు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర, సంక్రాంతి సెలవులపై ఊర్లకు వెళ్లుతున్న ప్రజలు ముందస్తుగా పోలీసువారి సూచన, జాగ్రత్తలను పాటించాలని ప్రజలను కోరారు. గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతరకు, సంక్రాంతి జాతరకు మేడారం జాతరకు పోయే ప్రజలు గృహాలల్లో విలువైన వస్తువులు, నగదు డబ్బులు, లాకర్లలో పెట్టుకొని ముందస్తుగా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆటోలో మైకెసెట్ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రచారం చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ, దేవస్థానం డైరెక్టర్ తాళ్లపల్లి బిక్షపతి, సిబ్బంది కానిస్టేబుల్ ఇంద్రవారి, శ్రీనాథ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---------------------------

# కాటారం వార్త

# 18న జిల్లా స్థాయి చెస్ పోటీలు

-చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్

-చదరంగం పోటీలకు సర్వం సిద్ధం..

-గెలిస్తే రూ.10వేల నగదు బహుమతి..!

**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త** ఈనెల 18న ఆదివారం జిల్లా స్థాయి చెస్ పోటీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్, గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్యలు తెలిపారు. కాటారం మండల కేంద్రం లోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన చెస్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సహించేందుకు జిల్లాస్థాయి చెస్ పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి 3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు రూ. 200ఎంట్రీ ఫీజు చెల్లించి ఈ నెల 17వ తేదీ లోపు 9603220621, 9010685005 లను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. చెస్‌తో మానసిక ఉల్లాసం, ఆలోచన సామర్థ్యం, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే దృఢత్వం కలుగుతాయని అన్నారు. అంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



-చెస్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..

గౌరవ అధ్యక్షులుగా పంతకాని సమ్మయ్య, అధ్యక్షులు కౌటం రవి పటేల్, ఉపాధ్యక్షులుగా జనగామ కార్తీక్ రావు, ముద్దం బాపు, గంట దేవదాస్, కార్యదర్శులుగా కడారి విక్రం, పాగె ప్రవీణ్ కుమార్, ప్రకాష్, శ్రీరాములు, ఆత్మకూర్ కుమార్, మారపాక రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా ఎస్.కె ఆసి, ముఖ్య సలహాదారులుగా కుంభం రమేష్, ఈసీ మెంబర్లు సీ.స్పందన, సిహెచ్ ఓదెలు, పాషా, మురళి, రామనారాయణ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

మల్హర్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో ఆదివారం తొలితరం స్వతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 219 వ జయంతి వేడుకలను వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒన్న తిరుపతిరావు, చల్ల మహేందర్, ఇందారపు సారయ్య బీసీ సంఘం నాయకులు రాజేందర్, చంద్ర చారి, మహేష్ మరియు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వడ్డే ఓబన్నజయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం భక్తుల కోసం 'సర్పంచ్' ఉదారత..

-పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు...

-రంగంలోకి దిగిన సర్పంచ్ గడవేని పవిత్ర-దేవేందర్ యాదవ్

**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త** మేడారం జాతరా కొన్ని రోజుల్లో సమీపిస్తున్న తరుణంలో రోడ్డు ప్రయాణ మార్గానికి ఇరువైపులా మూల మలువుల వద్ద పొదలు, పిచ్చి మొక్కలు ప్రధాన రహదారిపై విస్తరించి వాహనాల రాకపోకలకు అటంకంగా మారి భక్తులకు ఇబ్బందిగా మారింది. అధికారులకు పలు మార్లు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నోటీస్ ఇచ్చిన కూడా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోయేసరికి గ్రామ పంచాయతీ సర్పంచ్ గడవేనా పవిత్ర-దేవేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శాగంటి రాకేష్ స్పందించి తమ సొంత నిధులతో 3 రోజులపాటు డోజర్ ద్వారా రోడ్డు కిరువైపులా పొదలు, చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు, కాటారం మండల ప్రజలు, మేడారం జాతరకు వెళ్లే భక్తులు సర్పంచ్ గడవేనా పవిత్ర-దేవేందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వివేకానందలో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు..!

-కన్నుల పండువగా ముందస్తు సంక్రాంతి సంబరాలు..

-అలరించిన హరిదాసుల కీర్తనలు, రంగురంగుల ముగ్గులు..

-సృజనాత్మకతకు వివేకానందలో వేదికైన రంగవల్లులు

**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల వివేకానంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా భోగిమంటలు, ముగ్గుల పోటీలు, కైట్స్ ఫెస్ట్ మొదలగు కార్యక్రమలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో హరిదాసుల వేష ధారణలతో పాటు, భోగి మంటల చుట్టూ పాటలు పాడుతు నృత్యాలు చేయటం, గాలిలోకి పతంగులను ఎగురవేయటం, వివిధ రంగవల్లులతో విద్యార్థులు కనబరిచిన సృజనాత్మకతకు నిదర్శనంగా చెప్పవచ్చునని అన్నారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వలుస వందన, కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. యాజమాన్యం తమ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్లు పంచడంతో శుభ వేడుక ముగిసిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.





## ప్రజలకు చేరువగా 'వార్త' సేవలు...

-మహాముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపు

-మహాముత్తారంలో ఘనంగా 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ

**మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో ఆదివారం 'వార్త' దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ కొండగొర్ల బాపు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొండగొర్ల బాపు మాట్లాడుతూ..దశాబ్దాలుగా 'వార్త' దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ, గ్రామీణ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేస్తూ, విశ్వసనీయతను కాపాడు కుంటున్న పత్రికా యాజమాన్యానికి, ప్రతినిధులకు ఆయన శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ(జీసీసీ) డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, వార్డు సభ్యులు బచ్చల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి బాపు, అశోక్, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



## గడ్డం క్రాంతిని సన్మానించిన జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

మల్హర్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి రణ దేవ్‌ను జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రోహిణి ఆధ్వర్యంలో ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, మంథని నియోజకవర్గ అధ్యక్షులు బీముల సందీప్, మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు పెంటరి రాజుతో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పగడాల రాజవ్వ, రావికెట్టి రాధమ్మ, రేగటి మహేమ్మ కుటుంబ సభ్యులను మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ ఆదివారం పరామర్శించారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొండ రాజయ్య, బడితల వెంకటస్వామి, కొండ వంశీ నాన్నమ్మ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల నాయకుడు కోట రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ యార్డులో వ్యవసాయ పనిముట్ల పంపిణీ

ఆలేరు, జనవరి 11,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు రాయితీలపై వ్యవసాయ పనిముట్ల నేడు పంపిణీ చేస్తున్నట్లు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరవుతున్నట్లు డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన అర్హులైన రైతులకు అది నాదిక వ్యవసాయ పనిముట్లు యంత్రాలను రాయితీ ధరలపై పంపిణీ చేయనున్నట్లు తెలిపారు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ప్రోత్సహించడం ద్వారా సాగు వ్యాయాన్ని తగ్గించి ఉత్పాదకతను పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యం అని అధికారులు తెలిపారు ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులకు పిలుపునిచ్చారు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



ఆలేరు ,జనవరి 11 ప్రభాతవార్త :

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా బండి శ్రీను ఉపాధ్యక్షుడిగా కళ్లెపు నరేష్ ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్ కార్యదర్శిగా ఎలగందుల వెంకటేష్ సహాయ కార్యదర్శిగా ఆవునూరు శ్రీనాథ్ కోశాధికారిగా జాలపు కొండల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి పేరు పేరు నా ధన్యవాదములు తెలిపారు. గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో దుసరి రాఘవేంద్ర, జాలపు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

మోటకొండూర్ :

మండల కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వంగ శివకుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వంగ శివకుమార్ కు శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డు సభ్యులు బుగ్గ సిద్ధులు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి, గడ్డం వెంకటేష్ గౌడ్, ప్రతి కంఠం గౌతమ్ రాజు, జంపాల నాగచందర్, మమ్మద్ ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తాను



తుర్కపల్లి ,జనవరి 11 ప్రభాతవార్త

పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని సర్పంచ్ గుగులోతు ధూప్సింగు నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ప్రహరీ గోడ పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతా పాఠశాల అభివృద్ధికి తమ గ్రామపంచాయతీ మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు

## లింగగిరి జాతరలో విద్యుత్ దీపాల ఏర్పాటు



చెన్నారావుపేట జనవరి 11 (ప్రభాతవార్త)

మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరలో ఆదివారం విద్యుత్ దీపాల ఏర్పాట్లను చేపట్టారు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర జరగనుంది ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి ఆధ్వర్యంలో జాతరలో ఏర్పాటను పర్యవేక్షించారు జాతర పరిసర ప్రాంతాల తో పాటు ఆలయం పైన పూర్తిస్థాయిలో దీపాలను ఏర్పాటు చేయించారు దీంతో ఆలయం విద్యుత్ దీపాలతో వెలుగుతోంది ఇలానే భక్తుల సౌకర్యార్థం జాతరలో ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు కాగా తాగునీటి వసతి రోడ్ల మరమ్మత్తులు వైద్య శిబిరాలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాపూర్ భాస్కర్ మాజీ వార్డు సభ్యుడు పరకాల రాజన్న తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల అదుపులో గంజాయి విక్రయదారుడు?

చెన్నారావుపేట జనవరి 11 (ప్రభాతవార్త)

గంజాయి విక్రయదారుడు పోలీసుల అదుపులో ఉన్న సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది మండలంలో గంజాయి తో పాటు ఇతర మారక ద్రవ్యాలు గుట్టుచప్పుడుగా నడుస్తున్నాయని సమాచారంతో ఎస్సై రాజేష్ రెడ్డి కొద్ది రోజుల నుండి నిఘా ఏర్పాటు చేశారు ఇందులో భాగంగానే ఇతర ప్రాంతాల నుండి గంజాయి ముఠా మండలానికి వచ్చిందన్న సమాచారంతో అప్రమత్తమయ్యారు రెండు రోజుల క్రితం మండలంలోని పోలీస్ స్టేషన్ కు దగ్గర్లో ఉన్న ఒ గ్రామంలో పక్కా సమాచారంతో మాటు వేశారు ఉదయం నుండి రెక్కీ నిర్వహించిన పోలీసులు నేరుగా ఇంటికి చేరుకొని దాడులు చేపట్టారు నిలువచేసిన సుమారు మూడు కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది అలాగే ఇందుకు బాధ్యుడైన యువకుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం కాగా దీని వెనకాల అతడు తో పాటు ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు ముమ్మరంగా విచారణ సాగిస్తున్నట్లు తెలుస్తోంది ఏదేమైనా మండలంలో గంజాయి నిలువలు దొరకడం కలకలం రేపుతుంది పోలీసులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తూ అసలు దోషులను పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం

## జాతీయ క్రీడల్లో సత్తా చాటిన గిరిజన యువకుడు

చెన్నారావుపేట జనవరి 11 (ప్రభాతవార్త )



మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువకుడు భూక్య ప్రకాష్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటారు గ్రామ శివారు తండాకు చెందిన భూక్య స్వరూప రవి దంపతుల కుమారుడు ప్రకాష్ ప్రస్తుతం హైదరాబాదులోని హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి పూణేలో స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు ఈ క్రమంలో ఒరిస్సా రాష్ట్రంలోని కటకులో జరుగుతున్న 33వ జాతీయ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారుఅండర్ 19 నేషనల్ విభాగంలో ప్రకాష్ ఏకంగా గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు కాగా మారుమూల తండా నుండి గిరిజన యువకుడు జాతీయస్థాయిలో రాణించడంతో బంధువులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ మేరకు గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య గోపాల్ నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేసి యువకుడిని అభినందించారు ఇలానే రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు

## సియం సహాయ నిధి చెక్కు పంపిణీ



చెన్నారావుపేట జనవరి 11 (ప్రభాతవార్త) :

మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేశారు.. గ్రామానికి చెందిన కూస వెంకట్ రెడ్డి అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 97 వేలు మంజూరు అయ్యాయి అట్టి చెక్కుని బాధిత కుటుంబానికిఆదివారం.అందించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల మధు గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు ఉపాధ్యక్షుడు కూసా సాయిబాబు పెండ్లి రాజేందర్ వార్డు సభ్యులు వడ్డే లత రమేష్ కూస కోమల సంపత్ పెళ్లి ఐలయ్య అరిగల రాజేష్ సుకన్య సూరయ్య లక్కర్సు రఘు తదితరులు పాల్గొన్నారు. చెన్నారావుపేటలో... ఈర్యా తండాకి చెందిన ధరమ్ సోతు లింగ్యా అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.. ఈ మేరకు బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 1 లక్ష రూపాయల చెక్కుని అందించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు రాధారావు ప్రతాపరెడ్డి ఉప సర్పంచ్ దొంతి శ్రీను నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే కుమార స్వామి మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ కుండే కుమార స్వామి ఈసం పెళ్లి ఐలయ్య కొమ్ముల పూలమ్మ బాబు గుగులోత్ రవి నాయక్ జోరు వీరయ్య గౌడ్ హంస భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్త మృతి పట్ల సంతాపం



చెన్నారావుపేట జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ శివారు భోజ్యా తండాలో కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు తండాకు చెందిన జాటోతు నర్సింహ ఆదివారం మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధార రంజిత్ పత్తి నాయక్ తండా సర్పంచ్ జాటోతూ పత్ని వాలియ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ ఉప సర్పంచ్ బానోతు చక్క గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాణోత్ రవి నాయక్ మాజీ సర్పంచ్ స్వామి నాయక్ మాజీ ఎంపీటీసీ దారవత్ రాములు నాయక్ వార్డు సభ్యులు దయ్యాల రాజు సింగరబోయిన కుమార స్వామి ఊరుగొండ సునీత వెంకన్న హర్ష సునీత మురహరి శంకర్ బండి దిలీప్ రఘు పాల్గొన్నారు..

## గ్రామస్తుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం:

చెన్నారావుపేట. జనవరి 11 (ప్రభాతవార్త )



వ్యక్తిగత విభేదాలకు పోకుండా ఐక్యతతో నే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు పాలకవర్గం నిర్ణయం మేరకు గ్రామంలో ఆదివారం వీధి దీపాల ఏర్పాటును చేపట్టారు సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వృధా చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు ఇందుకోసం సలహాలు సూచనలు అభివృద్ధికి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ వార్డు సభ్యులు రజిత సతీష్, ఉప్పుల రాధిక రాజు, కోల విజయ్, అజ్మీర భారతి రాజు, కంకల అశ్విని రాజు, లక్కరాజు, మాచర్ల ఎల్ల గౌడ్, గోడిశాల భవాని సురేందర్, మూడు రమేష్, ఈసంపల్లి ఐలయ్య, కొమ్ముల పూలమ్మ బాబు, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,జున్నుతుల మహేందర్ రెడ్డి,ధోని మణెమ్మ, మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ రఫీ, ముల్క సాంబయ్య సిబ్బంది పాల్గొన్నారు

## గుర్రాల దండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**

మండలంలోని గుర్రాల దండి గ్రామంలో గుర్రాల దండి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు ప్రారంభించారు. ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల అశోక్ లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, బీబీనగర్ ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, సర్పంచ్ ధరావత్ గోపి నాయక్, ఉపసర్పంచ్ ధరావత్ శ్రీను నాయక్,



ధరావత్ సతీష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ్మా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

**గుండాల ,జనవరి 11 ప్రభాతవార్త:**

గుండాల మండలంలోని వస్తా కొండూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల అనంతరం గ్రామ రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్



పార్టీలో చేరిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న, మచ్చ శాఖ అధ్యక్షుడు యాట రాజు, సింగారం వెంకన్న, బీఆర్ఎస్ రైతు కోఆర్డినేటర్ నల్లు ప్రభాకర్ రెడ్డి, నన్నుబోతు గణేష్, దిండిగాల స్వామిరావు, షేక్ మదర్, పిట్టల శ్రీనివాస్, బట్ట మేకల మల్లయ్య, పరమేష్, సోమయ్య, దొడ్డి సతీష్, దొడ్డి రాజశేఖర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్లకు ఇరువైపుల ఉన్న కంపచెట్ల తొలగింపు

**ఆత్మకూరు ,జనవరి 11 ప్రభాతవార్త:**

ఆత్మకూర్ గ్రామ పరిధిలోని ఆత్మకూర్ మెయిన్ రోడ్డునుంచి సాగుబావి మైసమ్మ గుడికి వెళ్లే దారి వరకు, అలాగే కాముని గూడెం వరకు ఇరువైపులా జంగల్ కటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచడం, రహదారి ప్రయాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ బిసు చందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, ఆరవ వార్డు మెంబర్ లోడి శ్రీనివాస్, లోడి మధు, లోడి శ్రీశైలం, లోడి మహేందర్, రాగటి మల్లేష్, బూడిది వెంకటేష్, లోడి రాజు, ఆలకుంట్ల మల్లేష్ పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్వి మండల



నాయకులు కదిరె నవీన్, నాగం మధు, మాదా నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం)జనవరి 7 ప్రభాతవార్త:**

సంఘబంధం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ ను,అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు కొంగరి పుష్పలత, పైళ్ల ప్రసన్న, తవిటి శైలజ, రంగ సంధ్యారాణి లను ఘనంగా సన్మాన చేశారు.ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు రచ్చ పల్లవి, కార్యదర్శి ఎండీ షాహీన్, కోశాధికారి తవిటి లక్ష్మి ్మ, వి ఓ ఏతవిటి స్వప్న, మాజీ ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య ,మహిళా సంఘబంధ సభ్యులు జయమ్మ, హంసమ్మ, చంద్రమ్మ, మమత, గౌరమ్మ, లక్ష్మి ్మ, సత్యలక్ష్మి ్మ, కలమ్మ, పావని, కల్పన, సంధ్యారాణి



తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని, మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఉన్నత కళాశాల 1992-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.సుమారు 30 ఏళ్ల అనంతరం మళ్లీ కలుసుకున్న మిత్రులు కళాశాల రోజులను,పూర్వ రాజకీయ శాస్త్ర అధ్యాపకులు చాగంటి బుచ్చయ్య గురువును పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో వెలిమినేటి జహంగీర్, మైపాల్ రెడ్డి, ఆకుల సుధాకర్, కరుణాకర్ రెడ్డి, వెంకట్ స్వామి, చిలువేరు రమేష్, వెంకట్ రెడ్డి, మల్లేష్, సునీల్, విద్యాసాగర్ రెడ్డి, బాలాజీ, ఇందిర, విజయలక్ష్మి ్మ, ప్రపూర్ణ, మాధవి, రాణి, అప్సర్, సుకన్య, రేణుక, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు.



## జి పి కార్మికుడి కుటుంబానికి అండగా శ్యాంసుందర్ రావు



**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**

బీబీనగర్ పట్టణానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పొట్ట నరసింహ్మా ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ మరణించాడు. అతడి కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పిఆర్ ఫౌండేషన్ అధినేత టీవీ శ్యాంసుందర్ రావు ఆదివారం పరామర్శించారు. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ్మా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్, పొట్ట వెంకటేశ్వర్లు, వెంపటి సుదర్శన్, బరిగల రవికుమార్, పొట్ట భాస్కర్, పంజాల ప్రవీణ్ గౌడ్, రాజు, వెంకట్, కృష్ణ, టిల్లు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గొట్టే ముక్కుల ఆకాష్ చారి కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, వార్డు సభ్యులు బింగి లావణ్య రమేష్, తూర్పునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య, కోశాధికారి ఈసారపు కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు వనం కొండల్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు వనం శ్రీశైలం గౌడ్, మచ్చ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని మక్త అనంతారం గ్రామంలో మునుకుంట్ల భరత్ కి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సర్పంచ్ ధర్మబోయిన కిలేందర్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, వార్డ్ సభ్యులు మారబోయిన వర్మ, పుట్ట ప్రసాద్, బూత్కూరి కలమ్మ సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ధర్నా బోయిన జంగయ్య, కనకబోయిన నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాల లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యాకరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానము నాశ మోని స్వప్న, రెండవ స్థానము చింతకింది రాధిక, మూడవ స్థానము అరిగే మంజుల గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన వారికి వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, గౌట్ మల్లికార్జున్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామ వార్డు సభ్యులు బహుమతులు అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు ( ఎం)జనవరి 11 ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు మజ్జిగ మానస, లోడి అఖిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అవసరమైన ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎంపవరింగ్ హాండ్స్

### శ్రేయ ఇన్ఫో టెక్ వారు దుప్పట్లు పంపిణి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సుందరయ్య కాలనీ, నివాసులకుచలితో ఇబ్బంది పడుతున్న నిరు పేదలను ఎంపవరింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రేయ ఇన్ఫో టెక్ ములుగు వారి సహకారంతో ఆదివారం గొంది రాజేష్ అధ్యక్షతన ఎంపవరింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శ్రేయ ఇన్ఫో టెక్ ఫౌండర్స్ బోనకుర్తి సాయికుమార్ రంగరి రవికుమార్ లు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 200 మంది నిరుపేదలకు శ్రేయ ఇన్ఫో టెక్ కంపెనీకి సంబంధించిన వారు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు బి సాంబశివ మాట్లాడుతూ, ఈ సంస్థ నిరుపేదలకు అండగా ఉంటుందని వారు తెలిపారు. చలికాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడు తున్నారని అన్నారు. చలి తీవ్రత నుండి తమను తాము రక్షించు కోవాలని వారు తగు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో వీరి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ, మా సంస్థ ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించాము అని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. మారుమూల



గ్రామాల వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రజలు సరైన పౌష్టికాహారం రక్తహీనతకు గురవుతున్నారని అన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ, అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేపట్టిన ఈ బృహత్కర కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపవర్మెంట్ హ్యాండ్స్ ప్రతినిధులు జక్కు వేణుగోపాల్ గౌడ్, ఎర్రబెల్లి రాజు, మెకానిక్ చంటి, జాల ప్రసాద్, చెరుకుల నాగేష్, నాగెల్లి రాజు, శ్రేయ ఇన్ఫోటెక్ మణిదీప్, శివరాజ్ ప్రజాసంఘాల నాయకులు సోమ మల్లారెడ్డి, పొదిల్ల చిట్టిబాబు, అంబాల మురళి ,పల్లపు రాజు, మంచోజు బ్రహ్మచారి, శ్రీరామోజు సువర్ణ, చిన్నపల్లి అశోక్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

మంగపేట జనవరి11, ప్రభాత వార్త



మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసాల నరసింహారావు తండ్రి లక్ష్మయ్య ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి లక్ష్మయ్య కి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి నేనున్నా నేనే ధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులు మర్రి లక్ష్మణ్ బాబు. బుచ్చంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకురాలు మెట్టు కవిత అత్త మెట్టు లక్ష్మి ఇటీవల కాలంలో యాక్సిడెంట్లో మరణించగా వారి కుటుంబాన్ని వారి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి ఏ సమస్య ఉన్న నాతోని చెప్పండి మీకు అండగా నేను ఉన్నానని లక్ష్మణ్ బాబు వారి కుటుంబానికి హామీ ఇచ్చారుగ్రామ ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, చిట్టి మల్ల సమ్మయ్య, పూజరి శ్రీనివాస్, యలవర్తి శ్రీనివాసరావు, ముకుందం తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు యగ్గడి అర్జున్ చిలకమర్రి లక్ష్మయ్య గారు చిలకమర్రి రాజేందర్ దంతనపల్లి నరేందర్ జాడి రాంబాబు దీకొండ బాబు జమిడే నాగేష్ గోమాసు మాణిక్యం పూసల నరసింహారావు పూసల బాబు పూసల ప్రభాకర్ పూసాల సమ్మయ్య చిన్న పెల్లి సమ్మయ్య కేశవులు బంధువుల సత్యం బుచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు బూరుగుల వెంకట మల్లు మండల ఉప్పలయ్య సామా మల్లారెడ్డి నక్క యాకయ్య ఎర్ర ఎంకన్న మండల రమేషు పిట్టల సురేష్ సతీష్ బొగ్గుల సతీష్ వీరనేని రమేష్ కాటూరి విజయ మద్దెల రాజు సామా రేణుక సామా చంద్రమ్మ సామాలక్ష్మి తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు

# కార్యకర్తలే పార్టీకి బలం

### కష్టకాలంలో అండగా నిలిచిన అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మంగపేట జనవరి11, ప్రభాతవార్త.** పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిలా భావించే బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదివారం మరోసారి తన మానవత్వాన్ని, కార్యకర్తల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. మంగపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీహరి గారి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం మనందరికీ తెలిసిందే. ప్రమాదం జరిగిన రోజే స్పందన ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే లక్ష్మణ్ బాబు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ రోజే స్వయంగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న బాబును పరామర్శించడమే కాకుండా, స్వయంగా డాక్టర్లతో మాట్లాడి బాబుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సలో ఎలాంటి లోటుపాట్లు ఉండ కూడదని కోరారు. బాధితుడికి అత్యుత్తమ చికిత్స అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. బాబు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా



ప్రతి నిధులతో కలిసి శ్రీహరి నివాసానికి వెళ్లారు. కాలుకు తీవ్ర గాయం కావడంతో విశ్రాంతి తీసుకుంటున్న బాబును ప్రేమతో పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పాల్గొన్న నాయకులు: ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబుతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొని శ్రీహరి గారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన ఎంపీ చామ

శాలిగౌరారం. ప్రభాతవార్త. జనవరి 11

శాలిగౌరారం మండలం లో డి.లీ.ళి ఫంక్షన్ హాల్ లో క్రికెట్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ తో కలిసి వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఎంపీ చామల మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువకుల ఆనందం, ఆహ్లాదం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడలు, సాంస్క ృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గత ఏడాది విజయవంతంగా సీఎం కప్పు నిర్వహించినట్లే, ఈ సంవత్సరం నిర్వహిస్తారు అన్నారు. యువత క్రీడలు ఆడడం వల్ల మనసికంగా మరియు శారీరకంగా దృఢత్వం కలిగి ఉండి నిత్య జీవితంలో కూడా ప్రతి విషయంలో పోటీ తత్వం కలిగి ఉండి ముందుకు వెళ్తారు అన్నారు. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసలైతూ తమ యొక్క బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారు అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి యువకులలో క్రీడా ప్రతిభను వెలికితీస్తూ మన రాష్ట్రానికి దేశానికి పేరు తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వాళ్లకు ఈ క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# బిఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షులు తాటి శెట్టి రాజన్న ఏకగ్రీవ ఎన్నిక

వెంకటాపురం ప్రభాతవార్త



ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి బిఎంఎస్ ఆటో యూనియన్ అండగా ఉంటుందని అధ్యక్షులు తాడి శెట్టు రాజన్న అన్నారు. వెంకటా పురం మండలంలో భారతీయ మద్దూరు సాంగ్ బిఎంఎస్ ఆటో యూనియన్ సమావేశం జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన ప్రెసిడెంట్, యూనియన్ మండల కమిటీ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచెట్టు రాజన్న ను అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా మద్దుకూరు అనిల్, వైస్ ప్రెసిడెంట్ గా జల్లి గంపల లక్ష్మీపతిని, కోశాధికారిగా దుర్గ మల్లేష్ ,సెక్రటరీగా బొల్లికొండ దేవేందర్ ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.కార్యవర్గ సభ్యులుగా చాలా వెంకటేష్, ఎస్ రమేష్, చిన్నం రమేష్ ,కొడాలి సత్యం ,సోయం రాంబాబును ఎన్నుకున్నట్లు తెలిపారు.ఆటో డ్రైవర్ల ప్రతి ఒక్కరికి అధ్యక్షులు తాడి శెట్టు రాజన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి..

భూపాలపల్లి రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బస్తి బాట కార్యక్రమం పేరుమీద వార్డులలో తిరుగుతూ కాంగ్రెస్ నాయకుల పై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ బౌతు రమేష్ మాట్లాడారు.. మాజీ ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో ఏదో అభివృద్ధి చేశామని అబద్ధపు మాటలు చెబుతూ వారి పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు బిఆర్ఎస్ నాయకులు రెండు లక్షల చొప్పున వేలం వేసి అమ్ముకున్నారని.. డబల్ బెడ్ రూమ్ ల విషయంలో న్యాయ విచారణ కూడా మేము సిద్ధమని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ చేసిన అక్రమాలచిట్ట మా దగ్గర ఉందని ఒక్క నిరుపేద కూడా ఇల్లు ఇవ్వలేదని సెగ్గంపల్లిలో రోడ్డు వెడల్పు కారణంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చుడం జరిగిందని వారు ఇల్లు అడుగుతే వారిని మభ్యపెడుతూ వారికి ఇల్లు ఇవ్వకుండా కాలం గడిపారని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆమెకు ఇందిరమ్మ ఇల్లు కూడా పెట్టించామని అధికారుల సర్వేలో గతంలో ఆమెకు ఇందిరమ్మ ఇల్లు రావడం వల్ల ఇప్పుడు సాంక్షన్ కాలేదని అధికారుల సర్వే ని కూడా తప్పు బట్టి బస్తీ బాట పేరుతో ప్రజలకు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నీకు తగిన గుణపాఠం చెప్తారని మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బౌతు రాజేష్, జాడి సరేష్, దుర్గం రవి, బామండ్లపేల్లి అశోక్, దుర్గం సాగర్, దుర్గం రాజు, ఆకుదారి విజయభాస్కర్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**ఫిబ్రవరి 12న కార్మికుల సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలి**

**జనవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం లో ఆదివారం ఉద్యోగ కార్మిక హక్కుల సాధన కోసం జిల్లా స్థాయి సదస్సు జరిగింది. వ్యవసాయ కార్మికులకు క్షమాపణ చెప్పి పార్లమెంటులో ఆమోదపరిచిన బిల్లులను ఏ విధంగా రద్దు చేసుకున్నారో అదే విధంగా ఈ కార్మిక చట్టాలను సైతం వెనక్కి తీసుకోవాలి అని అన్నారు. కార్మిక ఉద్యోగ సంక్షేమం కోసం పాటుపడే చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగానే రద్దు చేసింది అని అన్నారు.రాజ్యాంగ హక్కులను రక్షి ంచాల్సిన కేంద్ర ప్రభుత్వం... తన బాధ్యత నుంచి తప్పించుకొని సమాజంలో వ్యత్యాసాలను పెంచే విధంగా ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత కడు పేదవారిగా జీవించే విధానాన్ని ప్రోత్సహించడం చాలా బాధాకరం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 10 ఏండ్లలో పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండానే అనేక బిల్లులను, చట్టాలను ఏకపక్షంగా ఆమోదం తెలుపుతోంది. ఈ విధానం ప్రజాస్వామ్యానికి హానికరం, కేంద్రంలోని బీజేపీ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిమూతపడుతున్నాయి. అనంతరం సదస్సు 10 తీర్మానాలు చేసింది. 1. బేషరతుగా 4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. 2. కార్మిక హక్కుల కోసం పోరాడిన పోస్టల్ డిపార్టమెంట్ జాతీయ నాయకుడు మహదేవయ్య ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. 3. రాష్ట్రంలోని లేబర్ కోర్టుల్లో ట్రిబ్యునల్స్‌ని పునరుద్ధరించాలి, పూర్తి స్థాయి న్యాయమూర్తులను నియమించాలి. 4. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల




క్లెయిమ్స్‌లను వెంటనే విడుదల చేయాలి, కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలి. 5. తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలు రూ.12 వేల భృతి, ఆటో కార్పొరేషన్, చనిపోయిన ఆటో కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అందించాలి. 6. షాపింగ్ మాల్స్‌లో పని చేస్తున్న కార్మికులకు మౌలిక వసతులు, ఉద్యోగ రక్షణ కల్పించాలి. 7. కేంద్ర, రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలి. 8. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి. 9. అన్ని కార్మిక సంఘాలు ఆర్థిక పరిపుష్టి కోసం పరస్పర సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి. 10. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై పునరాలోచించాలి... ఫిల్డ్ అసిస్టెంట్స్ వేతనాలు పెంచాలి, ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి, నూతన నియామకాలు చేపట్టాలి.కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాయిని రవి, జిల్లా కో కన్వీనర్ మల్లేశం, పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులు యాదవ రెడ్డి, వెంకటేశ్వర్లు, బీఎస్ఎన్ఎల్ కార్మిక సంఘం నాయకులు సంపత్ రావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తేలు సారంగపాణి, కాటాపురపు రాజు , మంజుల యువరాజు, ఈసంపల్లి సంజీవ, జయరాం, బాబు, ధర్మరాజు,రఘు, స్వామి, భిక్షపతి, మహేందర్,రమేష్, మంజుల, రమ, రాజు, సమ్మయ్య, గిరి, శ్రీధర్, శివరాజ్, చంద్రమోహన్, పరుశురాములు, తిరుపతి, గోపాల్, రవి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సంఘటిత అసంఘటిత రంగా కార్మిక నాయకులు పాల్గొన్నారు.




# జయగిరిలో సంక్రాంతి సంబరాలు

**హసన్ పర్తి, జనవరి 11, ప్రభాతవార్త**



.హసన్ పర్తి మండలంలోని జయగిరిలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ భూక్య అరుణ్ ,గ్రామ పాలక మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 30 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలు గా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ్మ , అధ్యాపకులు జయశీల పార్వతి, రమిత హాజరై మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ప్రతిభ గల ముగ్గురిని ఎంపిక చేశారు. మొదటి బహుమతి బొజ్జ సంధ్యారాణి, రెండో బహుమతి పిట్టల సునీత, మూడో బహుమతి జనగాని సాత్విక ఎంపికయ్యారు. అనంతరం గెలుపొందిన మహిళలను గ్రామ ప్రజలు ,గ్రామ పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పాలకమండలి సభ్యులు ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

**జనవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: హన్మకొండ ప్రెస్ క్లబ్ లో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మరియు జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ను సామాజిక న్యాయ వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ భగీరథ్ తో కలిసి ఆవిష్కరణ చేశారు. డాక్టర్. భగీరథ్ మాట్లాడుతూ వైద్యం లోనుసామాజిక న్యాయం జరుగాలన్నారు. ఆరోగ్య శ్రీ లో దీర్ఘ కాల రోగులను కూడా చేర్చి న్యాయం చేయాలని డాక్టర్ భగీరథ్ తెలిపారు. ప్రజా క్షేమం కోసం పాలన చేస్తున్న ప్రభుత్వం లో అట్టడుగు వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన సలహా దారు కొమ్మినేని భూపాల్ రావు, జాతీయ నాయకులు సి కె ఎం కాలేజి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మండల సాంబయ్య, ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ, వడ్డెర న్యాయ వేదిక జాతీయ అధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లన్న వడ్డెర సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన



కార్యదర్శులు చల్లా లింగయ్య. గట్ల రాజన్న పద్మ శాలి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మార్గం ఎల్లయ్య వడ్డెర న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు టి. వీరబాబు పెరిక కుల న్యాయ వేదిక నాయకులు అచ్చ వినోద్ కువ నార్ న్యాయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగ వెంకట్రజం హన్మకొండ జిల్లా అధ్యక్షులు దామెరుప్పుల శంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్య యాదవ్ దేవన బోయిన కుమార్ యాదవ్ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు జున్ను సదానందం యాదవ్ కోరే రవి యాదవ్ లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా రజక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ పరమానందం మహిళా నాయకురాలు పబ్బ ఉమా రాజేందర్ జోడుముంతల అనిత , తడితర్నాయకులు పాల్గొన్నారు.

# ఓసి సింహ గర్జనకు తరలిన హసన్ పర్తి ఓసీలు

**హసన్ పర్తి, జనవరి 11, ప్రభాతవార్త. హన్మకొండ**

ఆర్ట్స్ కాలేజీలో ఆదివారం జరిగిన ఓసీ ల సింహ గర్జన సభకు 100 బైకులతో ర్యాలీ గా హాజరు అయిన హసన్ పర్తి ఓసీ జేఏసీ నేతలు. ఓసిల హక్కులకై ఉద్యమించాలని నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఓసి కులస్తుల కదిలిన సింహ గర్జనకు హసన్ పర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గత రెండు రోజులుగా ఓసి కులస్తులు మండల వ్యాప్తంగా సమీకరణలు నిర్వహించి ఆదివారం మండల కేంద్రం నుంచి సుమారు 100 ద్విచక్ర వాహనాలపై సభాస్థలికి తరలి వెళ్లారు. ఓసి సింహ గర్జనకు వెళ్ళిన వారిలో వీసం సురేందర్ రెడ్డి చకిలం రాజేశ్వర్ రావు వీసం రవీందర్ రెడ్డి వీసం కర్ణకర్ రెడ్డి పాడీ మల్లారెడ్డి మారపెల్లి రామచంద్ర రెడ్డి దహగం రమేష్ వేదాంతం సంపత చార్యులు నాగమల్ల సుధీర్ చకీలం చంద్రశేఖర్ గౌరిశెట్టి కృష్ణమూర్తి వెలగటి నరేందర్ రెడ్డి వీసం రాజిరెడ్డి సంజీవ రెడ్డి సంపత్ రెడ్డి తిరుపతి రెడ్డి రవీందర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి మధుకర్ రెడ్డి విద్యా సాగర్ రెడ్డి జైపాల్ రెడ్డి వెంకన్న శ్రీనివాస్ తదితర ఓసీ నేతలు ఉన్నారు.



# కాజీపేట చౌరస్తాలో వడ్డే ఓబన్న 219 జయంతి

**కాజిపేట్ మండల్ జనవరి11(ప్రభాతవార్త)**

వరంగల్ పశ్చిమ నియోజవర్గం కాజీపేట చౌరస్తాలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 219 జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి విచ్చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించి వడ్డెర కుల సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా అండగా ఉంటుందని భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు ఉన్నా నేను మీ తోడు ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వడ్డెర సంఘానికి అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో 62,63వ డివిజన్ కార్పొరేటర్లు,జక్కుల.రమా రవీందర్ యాదవ్, విజయ శ్రీ సయ్యద్ రజాలి,తోపాటు మాజీ కార్పొరేటర్లు,సంచు.అశోక్,గుంటి.కుమార్



స్వామి,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పాలడు గుల.ఆంజనేయులు,పసునూరి. మనోహర్,మైసరపు.సిరిల్ లారెన్స్,పల్లపు. నవీన్,పల్లపు.శ్రీనివాస్,ప్రభాకర్,ఆసిఫ్,వడ్డెర. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,పల్లపు.సమ్మయ్య, నూతనంగా హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన,గండికోటి.సంపత్ ని ఎమ్మెల్యే సత్కరించారు.

# కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొక్క కుమార్

**హసన్ పర్తి, జనవరి 11, ప్రభాతవార్త**

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్ పర్తి కిడ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో బొక్క కుమార్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వాకర్స్ సభ్యులు తెలిపారు.ప్రధాన కార్యదర్శి చకిలం చంద్రశేఖర్ ,కోశాధికారి గూడూరు లక్ష్మి ్మ నారాయణ ఉపాధ్యక్షులు గా కరట్లపెల్లి శ్రీనివాస్, నంది శ్రీనివాస్, వేల్పుల తిరుపతి, సంయుక్త కార్యదర్శి గా గొర్రె రమేష్,సంగీకారి నాగరాజు, గొల్ల సాంబయ్య డైరెక్టర్లు గా కి పురుషోత్తం రెడ్డి, సంగాల రాజు,ఎరుకొండ రమేష్,వీసం అనిల్ రెడ్డి, అనుమసుల మధుసూదన్ రెడ్డి గౌరవ అధ్యక్షులు గా పాపిశెట్టి శ్రీధర్,ముఖ్య సలహా దారులుగా బోడ యుగేందర్, గంగినేని రవికుమార్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారుడిస్ట్రిక్ట్303 డిప్యూటీ గవర్నర్ గా నాగమళ్ళ సుధీర్,డిస్ట్రిక్ట్ సంయుక్త కార్యదర్శి గా పుల్లా దుర్గారామ్ గార్లు ఎన్నుకోవడం జరిగింది.



# వీరభద్ర స్వామి దర్శించుకున్న హన్మకొండ వాకర్స్ ఘన స్వాగతం పలికిన కొత్తకొండ వాకర్స్ అసోసియేషన్

**భీమదేవరపల్లి: జనవరి 11 (ప్రభాతవార్త)**

ఉదయం పూట వ్యాయామం కొరకు కాలి నడక నడిచే అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు జంగా గోపాలరెడ్డి ఆధ్వర్యం లో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కొత్తకొండ వరకు సైకిల్ యాత్ర చేసి ఆదివారం రోజున వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు . సుమారుగా అసోసియేషన్ సభ్యులు 15 మంది ఈ సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర చేసే వారికి కాజీపేట పురుషోత్తం విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి, అధ్యక్షుడు పర్యావరణ ఐక్య వేదిక వరంగల్ సైకిల్ చోదకులకు శుభాకాంక్షలు తెలిపి సైకిల్ యాత్ర ను ప్రారంభించారు. ఈ యాత్ర నుండి వస్తున్న వాకర్స్ కి కొత్తకొండ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పురుషోత్తం సైకిల్ యాత్రలు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అవగాహన కల్పిస్తాయని , సైకిల్ యాత్ర ల వల్ల మోకాళ్ళ నొప్పులు తగ్గడమే కాక గుండె కండరాలకు వ్యాయామం తో పాటు రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యం చేకూరుతుంది అని ప్రశంసించారు. సైకిల్ ఆవిష్కరణ జరిగి 150 ఏళ్లు అయినా దానికి ఉన్న మోజు ,ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. ప్రత్యేక అతిథి గా పీవీ మదన్ మోహన్ రావు హాజరయి సీనియర్ పౌరులు ఇలాంటి సైకిల్ యాత్రలు చేపట్టడం యువతకు స్పూర్తి దాయకం అని అభినందనలు తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో సంఘం సెక్రటరీ పులివెండ్ల అనంత్, జాయింట్ సెక్రెటరీసత్యనారాయణ,సుధాకర్ రెడ్డి,రాంబాబు,రవి,రాజు, చంద్రమోళి,సుదర్శన, పాల్గొన్నారు.



# మచ్చాపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకమండలి సర్పంచ్ "బోడకుంట్ల మానస ప్రకాష్"ఆధ్వర్యంలో రంగవల్లిలా పోటీ:

*గీసుగొండ ప్రభాతవార్త.*

గీసుకొండ మండలంలో ప్రప్రదమంగా ఆదివారం బాలి కళకు మహిళలకు ముగ్గుల (రంగవల్లి) పోటీ జిల్లా పరిషత్ హై స్కూల్ మచ్చాపూర్ లో నిర్వహించడం జరిగింది .ఈ పోటీలలో గ్రామ బాలికలు, మహిళలు దాదాపు 51 మంది పాల్గొన్నారు .ఈ 51 మంది మహిళలు పాఠశాల ప్రాంగణాన్ని అంతా రంగవల్లులతో కలకలలాడించారు. ఇది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి మహిళా మణుల పండుగ అని చెప్పవచ్చు .ఈ రంగవల్లులను సంక్రాంతి పండుగకు సంబంధించిన ఆనవాళ్లు ఉట్టిపడే విధంగా వివిధ రంగులతో, వివిధ సంస్కృతులతో మన ప్రాంతీయ, రాష్ట్రీయ, దేశీయ నాగరికతలకు అనుసంధానం చేశారు .ఈ సంక్రాంతి పర్వదినం గొబ్బెమ్మల, గోమాతల యొక్క రూపాలు, పూర్ణ కుంభాల ఆకృతులు, సంస్కృతి సాంప్రదాయాల ఉట్టిపడే విధంగా ముగ్గులు పరిచారు .ఈ కళాఖండాలు చాలా ఆకర్షణీయంగా భారతీయ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆగుపడి అందరిని ఆనందచకితులను చేశాయి .ఈ రంగవల్లి కార్యక్రమములో బాలికలు ,పెద్దలు దాదాపు రెండు మూడు గంటల పాటు శ్రమకూర్చి మనసును కేంద్రీకరించి, మన కలలను గుర్తు తెచ్చుకొని, చక్కని రూపాలను వివిధ రంగులతో ఆకర్షనీయంగా పరిచారు. ఈ దృశ్యాలు చూపరులకు చాలా ఆకర్షణీయంగా ఆనందదాయకంగా కనిపించాయి. వారు చాలా సంతోషపడ్డారు . సర్పంచి మానస ఆడపిల్లల పైన మహిళల పైన వారికి ఉన్నటువంటి మక్కువ , గౌరవము వల్ల ఈ ప్రోగ్రామును ఏర్పాటు చేసి ఇందులో ఎక్కువమంది పాల్గొనడానికి గ్రామములోని పిల్లలతో మహిళలతో సంప్రదించి వారందరూ ఈ కాంపిటేషన్ లో పాల్గొనే విధంగా చూశారు. గ్రామ పెద్దలు బోడకుంట్ల ప్రకాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పండుగ ఎలక్షన్స్ అయిన వెంటనే వచ్చాయి అందువల్ల ఈ పండుగను మామూలుగా నిర్వహిస్తున్నాము వచ్చే సంవత్సరం ఈ సంక్రాంతి పర్వదినాన్ని అతి వైభవంగా అనేకమంది మహిళలు ఈ రంగవల్లి కార్యక్రమములో పాల్గొనే విధంగా ఏర్పాటు చేసి మా సోదరీమణులందరికీ గుర్తుండే విదంగా బహుమతులు ప్రధానము చేస్తామని అన్నారు .ఇది మా గ్రామ మహిళలకు ఇచ్చే మొదటి పాలకమండలి చిరు కానుకగా భావించాలని అన్నారు .ఈ రంగవల్లి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ఈ ఓ రవీందర్ గారిని ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు అందరూ హాజరైనారు .వీరే కాక గ్రామ పెద్దలు ,పిల్లలు, యువత అందరూ హాజరై ముగ్గులను చూసి ఆనందపడ్డారు. ముగ్గులు వేయడం పూర్తి అయిన తర్వాత ఉపాధ్యాయురాళ్లను ప్రధానోపాధ్యాయులు ,గ్రామ పెద్దలు ఒక కమిటీగా ఏర్పడి వేసినటువంటి ముగ్గులలో మొదటి ,రెండవ, మూడవ బహుమతులను ఎలాంటి పక్షపాతం లేకుండా ఎన్నిక చేశారు ప్రత్యేకంగా కన్సోలేషన్ ప్రైజ్ కూడా నాలుగవ బహుమతిగా ఎంపిక చేసి వారందరినీ ఆహ్వానించి బహుమతులను అందజేశారు. మరొక విషయం ఏమిటంటే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమతులు ఇవ్వడము అనేది ఒక ప్రత్యేకత. మొత్తం మీద ఈ సంక్రాంతి రంగవల్లి ఉత్సవము ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు యువతులు అందరూ పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ సర్పంచుల "సన్మాన మహోత్సవ సభను" విజయవంతం చేయాలి.

## MRPS వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిగ .

*గీసుగొండ ప్రభాతవార్త.*

ఈరోజు గీసుగొండ మండలంలోని కొనాయమాకుల వద్ద ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి పిలుపుమేరకు 21న ఉప్పల్ భగత్ శిల్పారామం లో రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన మాదిగ సర్పంచులను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న సన్మానించనున్నట్లు తెలిపారు. అందరూ హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వైద్యశాఖ మంత్రి దామోదర నరసింహా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విచ్చేస్తున్నారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో గీసుకొండ ,దుగ్గొండి మండలాల నుంచి అధిక సంఖ్యలో మాదిగ సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు హాజరుకావాలని ఈ సన్మానసభను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గీసుకొండ మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ,ఉప సర్పంచ్లను కొమ్ముల కమల బిక్షపతి. జన్ను దివ్యభారతి. ఉప సర్పంచ్ కోట ప్రమోద్. దుగ్గొండి మండల సర్పంచులు అలిమ చిరంజీ. రేకింపల్లి సుజాత. రాంబాబు. గవిచర్ల సర్పంచ్ సదయ్య. వీరందరికి జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్ గారు మర్యాదపూర్వకంగా గౌరవించి శాలువాతో సన్మానించి ఇన్విటేషన్ కార్డు అందజేసి వచ్చిన వారందరికీ ఆహ్వానం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సురేష్ ,జిల్లా యువసేన అధ్యక్షులు కేదాసి ప్రేమ్ సాగర్, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగెల యాకోబు ,దుగ్గొండి మండల అధ్యక్షులు గూడెం అమరేందర్, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, సంగెం మండల అధ్యక్షులు జంగిలి రాజు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరైన రాజనాల శ్రీహరి

*వరంగల్ సిటి జనవరి11 ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జరుపుతున్న ఈ పోటిలను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. దాదాపు ఇరువై జట్ల క్రీడాకారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో రాజనాల శ్రీహరి మాట్లాడారు. క్రీడాలు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందిస్తాయి అని అన్నారు. అలాగే క్రీడల్లో రాణించి వారికి ఏదో ఒక సమయంలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, నిర్వాహకులు సి తరుణ్, పి సందీప్, డి కిషోర్ ఆర్కె. దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




# కంటాత్మకూర్ సమ్మక్క సారలమ్మ జాతర పనులు ప్రారంభం

*నడికుడ, జనవరి 11 (ప్రభాత వార్త ):*

ఈ నెల 29నుండి జరగబోవు కంటాత్మకూర్ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆదివారం గ్రామ సర్పంచ్



కొంగోటి తిరుపతి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల ప్రజలే కాకుండా చుట్టూ నలుమూలల నుండి భక్తులు తరలి వస్థారని అన్నారు. ప్రజలకు వ్యాపారస్థులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పిస్తిన్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారుల సహకారంతో జరగబోతున్న జాతరను సమిష్టిగా విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ మండ ధనుంజయ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భైరపాక భద్రయ్య, మామిడి దేవేందర్, పొన్నం పూర్ణచందర్, బుస్స రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ హాకీ పురుషుల జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఈస్ట్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల హాకీ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈజట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.



# ఫిట్‌నెస్‌తో ఆత్మవిశ్వాసం

## - డీసీపీ రాజమహేంద్రనాయక్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఫిట్నెస్ పై దృష్టి సారించాలని, దీనివల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు.





ఆదివారం జనగామ పట్టణంలోని స్వామి జిమ్‌సెంటర్లో పుష్ అప్స్, షోల్డర్, ఓవర్‌హెడ్ ప్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాయామంతో శరీర దృఢత్వమే కాకుండా ఆలోచన శక్తి, క్రమశిక్షణ మెరుగుపడుతుందన్నారు. యువకులకు తక్కువఖర్చుతో శిక్షణను ఇచ్చి రాష్ట్ర, జాతీయ



స్థాయిలో ప్రోత్సహిస్తున్న జిమ్ సెంటర్ నిర్వాహకుడు స్వామిని అభినందించారు. పోటీల్లో 250 పుష్‌అప్స్‌తో పరుషరాము విజేతగా, 160పుష్‌అప్స్ చేసిన అఖిల్ రన్నరప్‌గా నిలిచారు. అలాగే షోల్డర్, ఓవర్‌హెడ్ ప్రెస్ పోటీల్లో శ్రవణ్ విజేతగా, వెంకటేష్ రన్నరప్‌గా నిలిచారు. విజేతలందరికీ డీసీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి, లింగాలఘణపురం మాజీ ఎంపీపీరాజు, కలెక్టర్ సీసీ రాజు, సత్యపాల్, మనోజ్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



# రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలి

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన సభ్యుల ఆహ్వాన సమ్మేళనంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో ఆదివారం భారీఎత్తున కాంగ్రెస్ పార్టీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలకు చేస్తున్న సేవ శూన్య మని, గతంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మొన్న జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను



భారీఎత్తున గెలిపించిన ప్రజలకు, గెలిచిన నూతన సర్పంచ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలోనూ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వెయ్యాలన్నారు. పార్టీలో చేరిన వారిలో దామెర థామస్, మైకేల్, దిలీప్,యాటెల్లి విక్రాంత్, ఎర్రవెల్లి బాలయ్య, మాదరబోయిన నర్సయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు సుదర్శన్ గౌడ్, భూక్య జుమ్లాల్, ప్రభుదాస్, చెన్నూరి సంజీవులు, అంకం రాజారామ్, చింతల జైపాల్, కొండ కుమార్, సర్పంచ్‌లు కుర్రె మల్లయ్య, బైకని రమబాలరాజు యాదవ్, దండెం శ్రీనివాస్, మంచినీళ్ల రాజు, ధనుష్, భూక్య రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం



తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించ తలపెట్టిన "ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం" పోటీలలో భాగంగా జనగామలో నిర్వహించే క్రీడల్లో పురుషులకు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ మహిళలకు కోకో, రన్నింగ్ జనవరి 17లోపు ఫ్రీగా నమోదు చేసుకోవచ్చునని భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతీయువకులకు వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలో దోహదపడతాయని కావున మండలం నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ క్రీడల్లో మొదటి, ద్వితీయస్థానంలో గెలుపొందిన జట్టుకు సర్టిఫికెట్ ఫ్రైజ్ మనీ, షీల్డ్ ఇవ్వబడునని, నియోజకవర్గంలో గెలుపొందిన టీంలు పార్లమెంట్ స్థాయిలో ఫిబ్రవరి1 నుంచి 6వరకు క్రీడలు నిర్వహించబడునని, ఈ యొక్క సదవకాశాన్ని మండల క్రీడాకారులు సద్వినియోగం చేసచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనర్సింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, చిలువేరి వెంకటేష్ గౌడ్, పెద్దబోయిన రాజు యాదవ్, భూక్య శ్రీకాంత్‌నాయక్, అనిల్ నాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

# పధోన్నతి పొందిన వాసు - ఆనంద్‌ప్రసాద్‌లకు ఘనసన్మానం

జనగామ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :

స్కూల్ అసిస్టెంట్లుగా పధోన్నతి పొందిన బి.వాసు, ఆనంద్ ప్రసాద్‌లను ఉపాధ్యాయ పరపతిసంఘం అధ్యక్ష, పధానకార్యదర్శి సంఘసభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి చాలా పవిత్రమైనదని అలాంటివృత్తిలో ఉన్న మనం భావిభారత పౌరులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆనందకుమార్, రవిశంకర్, బానోత్ రవీందర్ మాట్లాడుతూ 27సంవత్సరాల తర్వాత లభించిన ప్రమోషన్



ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చేలా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలే చదువుతున్నారని, సమాజంలో అట్టడుగుస్థాయిలో ఉన్నవారి పిల్లలను గొప్పవారిగా తీర్చిదిద్దే అవకాశం మనకు దొరకడం అదృష్టంఅని అలాంటి పిల్లలను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రమోషన్ దొరకడం మరింత భాధ్యతను పెంచుతుందని, అందుకే మరింత భాధ్యతతో పనిచేయాలని కోరారు. ఒక ఐఏఎస్, ఐఏఎస్ నీ, ఒక డాక్టర్ డాక్టర్‌ను, ఒక ఇంజనీర్, ఇంజినీర్ నీ తయారు చేయలేరని, ఒక ఉపాధ్యాయులు మాత్రమే సమాజంలోని అన్నీ వృత్తులను తయారు చేయగలరని అంతటి పవిత్రమైన వృత్తిలో ఉన్న మనం అందరం ఉపాధ్యాయ వృత్తినీ గౌరవంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జగ్గారెడ్డి, వెంకటరాజయ్య, యాదగిరి, రవీందర్, శాడా రవి, వెంకటయ్య, ఖీమా, గోపికిషన్, శివరాం,గోపాలరెడ్డి, రిటైర్డ్ టీచర్స్ ధర్మయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల సందర్భంగా ఆటలపోటీలు



బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :

మండలంలోని కట్కూరు గ్రామ సర్పంచ్ బల్ల రవీంద్రనాథ్, విఎస్ఆర్‌నగర్ గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ఆటల పోటీలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఈ యొక్క క్రీడా పోటీలను సంతోషంగా ఆడుతూ పాడుతూ విజయవంతం చేయాలని సర్పంచులు ఇద్దరు జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్కూరు గ్రామ ప్రజలతోపాటు ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ నిడిగొండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాగుండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పుట్ట నరసింహులు, పిట్టల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, చింతలరవి, గుడుగుల సత్తయ్య, తాళ్లపల్లి పెంటయ్య, బొడ్డు బాలముల్లయ్య, ఏనుగుల ఎర్ర రామయ్య తోపాటు క్రీడలకు సంబంధించిన ఆర్గనైజర్ మానుపాడు శ్రీహరి, గొడుగు బాలరాజు, గాగిల్లాపురం కరుణాకర్, మరిగడి రాజు పలువురు పాల్గొన్నారు.

# వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులుగా ఎనగందుల భిక్షపతి

జనగామ కల్చరల్, జనవరి 11 ప్రభాతవార్త :

పాలమూరులో జరుగుతున్న విశ్వహిందూ పరిషత్ వార్షిక సమావేశాలలో రాష్ట్ర అధ్యక్షుడు భోజనపల్లి నర్సింహ్మామూర్తి, ప్రధాన కార్యదర్శి పరాయితం లక్ష్మీనారాయణ, క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల్ల సత్యం జీ, కేంద్రప్రాంత అధికారిలు, జనగామ జిల్లా విషయమై అతి కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, సమాజ సేవకులు ఎనగందుల బిక్షపతిని నియమిస్తూ సభా వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రాంత అధ్యక్షులు నర్సింహ్మామూర్తి మాట్లాడుతూ జనగామ జిల్లాలో పరిషత్ హిందువులను సంఘటితం, చైతన్యం చేసే విధంగా కృషిచేయాలని తెలిపారు. కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మప్రచారం, కార్యక్రమ నిర్వహణలో జనగామ ముందంజలో నిలుస్తున్నదని, మరింత విస్తృత కార్యక్రమ నిర్వహణ, కార్యవర్గ విస్తరణ అవసరమున్నందున, మరింత బలాన్ని ఇచ్చేందుకు సమర్థవంతమైన అధ్యక్షుడిని నియామకం చేస్తున్నట్లు తెలిపారు. యావత్



జనగామ జిల్లా హిందువులందరూ విశ్వహిందూ పరిషత్ కి చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ కార్యదర్శి నందాల చందర్‌బాబు, జనగామ జిల్లా నుండి కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, సహకార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ, భజరంగ్ దల్ కోకన్వీనర్ సాయితేజ తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడికి అభినందనలతో స్వాగతం పలికారు.

# వడ్డే ఓబన్న జీవితం నేటి యువత కు ఆదర్శం

నర్సంపేట జనవరి 11( ప్రభాతవార్త)
వడ్డెర జాతి రత్నం వడ్డే ఓబన్న జీవితం నేటి యువత ఆదర్శమని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. నర్సంపేట పట్టణం సర్వాపురంలో ఆదివారం వడ్డే ఓబన్న 139 వ జయంతి వేడుకలు వడ్డెర సంఘం నాయకుడు ఒర్సు తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోదండరామ్ రెడ్డి హాజరై ఒబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ, వడ్డే ఓబన్న వడ్డెర సమాజానికి స్వాభిమానం, ఐక్యత, హక్కుల కోసం పోరాడిన నిజమైన ప్రజానాయకుడు అని అన్నారు. అన్యాయానికి ఎదురొడ్డి నిలబడి, వెనుకబడిన వర్గాల గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే చట్టం తీసుకురావడం లేదని చెప్పారు.ఈ సందర్భంగా



వడ్డెర సంఘం నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ ఒర్సు తిరుపతి మాట్లాడుతూ, వడ్డే ఓబన్న వడ్డెర సమాజంలో జన్మించి, సమాజం ఎదుర్కొన్న అవమానాలు, వివక్షను దగ్గరగా చూసి ఎదిగిన పోరాట యోధుడు అని తెలిపారు. వడ్డెరలకు గౌరవం, గుర్తింపు, హక్కులు సాధించాలనే లక్ష్యంతో తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేశారని అన్నారు. ప్రజలను ఐక్యంగా సంఘటితం చేసి, స్వాభిమానం కలిగించిన నాయకుడిగా వడ్డే ఓబన్న గారు చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. వడ్డే ఓబన్న శరీరంగా మన మధ్య లేకపోయినా, ఆయన చూపిన ఆశయాలు, పోరాట స్ఫూర్తి ఈరోజుకీ వడ్డెర సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. వడ్డెర కులంలో పుట్టినవాడిగా వడ్డే ఓబన్న జయంతిని ఈరోజు నిర్వహించడం తనకు గర్వకారణమని, ఆయన ఆశయాలను కార్యరూపంలో కొనసాగించడమే మనం ఆయనకు చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదల సంజయ్ కుమార్, న్యాయవాది పండుగ శ్రీనివాస్, వడ్డెర సంఘ జిల్లా అధ్యక్షులు ఒర్సు రాజేందర్, ఒర్సు అశోక్, ఒర్సు వెంకన్న, సాంబయ్య, రాపోలు శ్రీనివాస్, రాపోలు రాములు,దారంగుల కొమురయ్య, సంపంగి సాలయ్య తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

నర్సంపేట జనవరి 11 (ప్రభాతవార్త)
కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలంగాణ నర్సంపేట లోని ప్రజా సంఘాల కార్యాలయం లో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇసంపల్లి బాబు సిఐటియు రాష్ట్ర నాయకులు ఆరూరి కుమార్ లు అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి సమావేశం పట్టణంలో పట్టణంలో ఆదివారం బి అంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న , వారు మాట్లాడుతూ.. కేంద్రం లోని బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం గత 11సంవత్సరాల నుండి ప్రజల పై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ అధిపతులకు కారుచౌకగా అప్పచెపుతుందని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వినాశ



కరమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ యజమానులకు దారాదత్తం చేస్తున్నారని,కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 2005సంవత్సరంలో గీతిత ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కూలీలకు పనులు చేసే అవకాశం లేదన్నారు. అలాగే ఈనెల 17 18 తేదీల్లో జరిగే తెలంగాణ జీవు జాతాను విజయవంతం చేయాలన్నారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, సిఐటియు నాయకులు కందికొండ రాజు, నర్రా నాగ రాజు,లక్క రాజు,. కార్తీక్, రుద్రరపు లక్ష్మీ,నరసింహారాములు తదితరులు పాల్గొన్నారు

# అసమర్థను కప్పి పుచ్చుకోవడానికే ప్రతిపక్షాలపై విమర్శలు..

**గ్రీన్ ట్రిబ్యునల్ బాధితుల విషయంలో ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి**
**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..**

కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:
చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ పేరు మీద కోదాడ చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో నివసించే 372 పేద కుటుంబాలకు గత 15 రోజుల క్రితం నోటీసులు వచ్చిన విషయం తెలిసిందేనని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై విమర్శలకు దిగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. నోటీసులు వచ్చి 15 రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే హైదరాబాద్, బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటున్నారే కానీ ఇక్కడ భయభ్రాంతులకు గురవుతూ, ఆందోళన చెందుతున్న బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించడానికి తీరిక దొరకలేదు.ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా మేము స్పందిస్తే కానీ ఎమ్మెల్యేకు ఈ విషయం



గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఒక ప్రతిపక్ష పార్టీగా ప్రజలకి అండగా ఉండాలని ఉద్దేశంతో వారిలో భరోసా నింపాలని ఆ కుటుంబాలను స్వయంగా కలిసి ధైర్యాన్నిస్తుంటే మా మీద స్థానిక ఎమ్మెల్యే విమర్శలు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బోడ గుండు కి బొటన వేలుకు పొంతన పెట్టినట్టు కోర్టు నుండి నోటీసులు వస్తే అదేదో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు మైకులు పట్టుకుని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ఎమ్మెల్యే గారికి ఇన్ని రోజులు పాలన మీదనే అవగాహన లేదనుకున్నాం, కానీ న్యాయవ్యవస్థ మీద కూడా అవగాహన లేదని ఇప్పుడు అర్థమవుతుం దన్నారు. కోదాడ పట్టణ చెరువు విషయంలో చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటోగా కేసును స్వీకరించిందని, అట్టి కేసుకు సంబంధించిన నోటీసులని ప్రభుత్వాధికారులైన రెవిన్యూ అధికారులు బాధితులకు అందజేశారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే గారు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే చెన్నై కోర్టులో ఎవరు కేసు వేయలేదని, అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని, అలాంటి దానికి ప్రతిపక్షాలకు సంబంధం ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రెవిన్యూ అధికారుల చేత మేము నోటీసులు ఇపిచ్చామని మీరు భావిస్తే అది మీ అసమర్థతనా, మా సమర్థతనా అని ఎమ్మెల్యే ఆలోచించుకోవాలన్నారు.అధికారంలో ఉండి నియోజకవర్గ సమస్యలు పట్టించుకోకుండా, నియోజకవర్గ ప్రజలు బాధలు వినకుండా, నోటీసులు ఎప్పుడు వచ్చాయో, ఎక్కడి నుంచి వచ్చాయో, ఎవరు ఇచ్చారు తెలవకుండా ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిఅవగాహన లేకుండా మాట్లాడడం సమంజసం కాదన్నారు. హైదరాబాద్, బెంగళూరులో విశ్రాం తి తీసుకోవడానికి నియోజకవర్గ ప్రజలు ఓట్లేసి గెలిపించలేదనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మునగాల, జనవరి 11, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 12 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠాలు చెప్పిన గురువులను పూల మాలలతో శాలువాలతో సన్మానించారు. వారు స్థిరపడ్డ అటువంటి వివిధ వృత్తుల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందోత్సవ గడిపారు. ప్రతి విద్యార్థి సమాన శ్రేయస్సు కు కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహనరావు, అల్లా బక్షి , ఖాజా మొయినుద్దీన్, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యం..

కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త :



మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఖమ్మం కు చెందిన మిద్దె తోటల సాగు నిపుణుడు కే. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ సుమతికి చెందిన ప్రకృతి పెరటి తోటలో కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు ఆధ్వర్యంలో మిద్దె సాగుదారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఇంటిపై కూరగాయలు సాగు చేసుకోవాలన్నారు. రోజు రోజుకూ కూరగాయల సాగులో రసాయనాల వినియోగంతో ప్రాణాంతక రోగాలు సోకుతున్నాయన్నారు. మిద్దె తోటల సాగుతో కూరగాయల ఖర్చు ఉండదన్నారు.మిద్దె తోటల సాగులో సహజ సిద్ధ మెలకువలు వివరించారు. అనంతరం నడిగూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త కిసాన్ సేవారత్న మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమతి, రోజా, కరుణ, రమ, మంజుల, పద్మ, కరుణాకర్, కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## భవనాల నిర్మాణానికి నిధులు విడుదల

నడిగూడెం, జనవరి 11, ప్రభాత వార్త:
గ్రామాల్లో మహిళా సమాఖ్య పక్క భవనాల నిర్మాణానికి ప్రభుత్వము నిధులు విడుదల చేసింది. మొదట విడతగా జిల్లాలో 175 మహిళా సమాఖ్యలకు భవనాలు మంజూరు చేశారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి 10 లక్షలు విడుదల చేశారు. 175 భవనాలకు రూ. 1.75 కోట్లు మంజూరయ్యాయి. సంక్రాంతి అనంతరం భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 16,809 స్వయం సహాయక సంఘాలు 579 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. మొత్తంగా 1,69,976 మంది సభ్యులు ఉన్నారు. ఈ భవనాలను మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక నిధులతో నిర్మించనున్నారు. ఈ నిధుల్లో మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులు పోగా మిగిలినవి కూలీలతో పనులు చేయించనున్నారు. ఒక్కొక్క భవనాన్ని 200 చదరపు గజాల్లో నిర్మిస్తారు. 500 చదరపు అడుగుల్లో పెద్ద హాలు నిర్మించేలా ప్లాన్ చేస్తున్నారు. తుంగతుర్తి మండలంలో 5, తిరుమలగిరి మండలంలో 13, నూతనకల్ మండలంలో 14, నాగారం మండలంలో 8, మద్దిరాల మండలంలో ఐదు, జాజిరెడ్డిగూడెం మండలంలో 8, సూర్యాపేట మండలంలో 18, పెన్ పహాడ్ మండలంలో 28, అనంతగిరి మండలంలో ఐదు, గరిడేపల్లి మండలంలో 20, హుజూర్నగర్ మండలంలో మూడు భవనాలు నిర్మించనున్నారు..

జయశంకర్ వార్త

# ఈపంచాయితీ సేవలు వేగంగా, సులతరంగా

మొగుళ్లపల్లి, జనవరి 11, ప్రభాత వార్త :

2015వ సంవత్సరం లో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఈపంచాయితీ అనేది గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందించడానికి రూపొందించిన ఒక ప్రత్యేక పోర్టల్. దీని ద్వారా పంచాయతీ రాజ్ సంస్థల పనితీరులో పారదర్శకతను మరియుజవాబుదారీతనాన్ని పెంచడమే లక్ష్యం.ఈ పోర్టల్ ద్వారా గ్రామీణ పౌరులు కింది సేవలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ఆస్తి పన్ను: గ్రామ పంచాయతి యొక్క ఇంటి పన్నులను ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు . భవన నిర్మాణ అనుమతులు: గ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన అన్ని పత్రములు ఉన్నాచో, ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడం వలన సులభముగా మరియు తొందరగా ఇతరులు జోక్యం లేకుండా అనుమతులు పొందవచ్చు. వ్యాపార లైసెన్సులు: గ్రామ పరిధిలో చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి లైసెన్స్ పొందడం. మ్యుటేషన్: ఆస్తి బదిలీ లేదా పేరు మార్పిడికి సంబంధించిన సేవలు. పొందవచ్చు. ఇవే కాకుండా జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. రియల్‌టైమ్ మానిటరింగ్: పంచాయతీ కార్యదర్శుల హాజరు, గ్రామాల్లో పారిశుధ్య పనులు వంటి వివరాలను ఉన్నతాధికారులు ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఆన్‌లైన్ ఆడిట్: గ్రామ పంచాయతీల ఖర్చులను పర్యవేక్షించడానికి తెలంగాణ ఆన్‌లైన్ ఆడిటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోనే ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.



మీరు నేరుగా ఈ పంచాయతి.తెలంగాణ.జివోవి.కాం వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ జిల్లా, మండలం మరియు గ్రామాన్ని ఎంచుకుని మీ ఇంటి పన్ను వివరాలను లేదా దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు.సేవలను పొందడానికి మీ ఆధార్ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ అవసరం ఉండవచ్చు.తెలంగాణ ప్రభుత్వం 2015లో ఈ మిషన్ మోడ్ ప్రాజెక్ట్ ను ప్రారంభించింది. ఐసిటి వినియోగంలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఈ విభాగం కేంద్ర ప్రభుత్వం నుండి పలు అవార్డులను కూడా అందుకుంది.ఈ సేవలను అమలుపరుచుటకు 2015 లో కంప్యూటర్ అపరేట్లను నియమించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లలో 24 మంది ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు .ఈ సేవలు కొనసాగడానికి వీరి పాత్ర కీలకం.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

భూపాలపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అమృత వర్షిని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాకి చెందిన దాసరపు సంజీవరావు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. సంజీవరావు సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. ఆయన మృతికి సంతాప సూచకంగా అమృత వర్షిని అనాధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వి రావు అధ్యక్షత వహించగా, లైసెన్ ఆఫీసర్ చంద్రశేఖర రావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, కార్యదర్శులు మండల శ్రీనివాస్, కిస్టస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గడిపే చక్రపాణి మాట్లాడుతూ భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ జన్మదిన పెళ్లి రోజు వేడుకలు నిర్వహించుటకు ఇటువంటి వృద్ధుల ఆశ్రమం అణువైనదని అన్నారు వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఏటా జనవరి 19న భూపాలపల్లి అసోసియేషన్ కార్యాలయంలో దాసరపు సంజీవరావు వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాయ మల్లు, సంజీవరావు కుమారుడు విద్యాసాగర్, ఎం జగదీష్, జి వంశీ, శ్రీధర్, రోడ్డ సంజీవ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, నాయకులు బత్తుల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అండగా నిలిచిన త్యాగాల చరిత్ర సిపిఐ

### సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

**భూపాలపల్లి, జనవరి 11, ప్రభాతవార్త** దేశంలో అణగారిన వర్గాల కోసం ప్రాణాల అర్పించిన త్యాగాల చరిత్ర సిపిఐ దని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఈనెల 18న ఖమ్మం జిల్లాలో నిర్వహించే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 30 వార్డు లో జీపు జాతాను అన్ని వార్డులలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మంలో కనీ విని ఎరుగని రీతిలో సిపిఐ వందేళ్ల ముగింపు సభలు సుమారు 5 లక్షల మందితో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అధికారం ఉంటే ఉంటాయి లేదంటే కనుమరుగైతాయని ఏ అధికారం లేకుండా ప్రజల పక్షాన నిత్యం వందేళ్ల ప్రజల కోసం పోరాడిన పార్టీ సిపిఐ



అని కొనియాడారు. ప్రజా సమస్యలపై పేదల పక్షాన నిత్యం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని అన్నారు. ఈనెల 18న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్,క్యాథరాజ్ సతీష్, జి శ్రీనివాస్, నూకల చెంద్రమోళి పాల్గొన్నారు.

# ఓసీ సింహగర్జన సభకు తరలిన ఓసీ కుల ప్రజలు

రేగొండ జనవరి 11ప్రభాతవార్త :

హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన ఓసీ ల సింహ గర్జన సభకు రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల ఓసీ కులాల ప్రజలు తరలి వెళ్లారు. 6 బస్సులు, ఐదు కార్లలో రెడ్డి, వైష్య, బ్రాహ్మణ, వెలమ, మార్వాడి ప్రజలు బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సభకు హాజరైన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంగల అధ్యక్షులు లింగారెడ్డి, రగొత్తంరెడ్డి, ఏడేల్లి మోహన్ రెడ్డి, గాంర్రెడ్డి లింగారెడ్డి, భగవాన్ రెడ్డి, ఇంద్రారెడ్డి, ప్రకాష్ రెడ్డి, రూపిరెడ్డి విజేందర్ రెడ్డి, పాకాల తిరుపతి రెడ్డి, పెండ్యాల మహేందర్ రెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, కేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దూదిపాల లింగారెడ్డి, సంపత్ రెడ్డి, చేరి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

### పార్డీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఎలిగేటి తిరుపతి



**మొగుళ్లపల్లి, జనవరి11, ప్రభాత వార్త:** మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. కాగా ఆ గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, పార్డీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ దేవున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగల్లు గ్రామం మాజీ సర్పంచ్ చందర్ పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన తక్కళ్లపల్లి రాజు

మొగుళ్లపల్లి, జనవరి 11:



మొగుళ్లపల్లి మండలంలోని లోని పాత ఇస్సిపేట గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, నేర్పాటి పోషమ్మ, నేర్పాటి లింగమ్మ, బొచ్చు సారయ్య పలు కుటుంబాలను తక్కళ్లపల్లి రాజు పరామర్శించిన వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం,రైస్ బ్యాగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి రాజు, గ్రామ సర్పంచ్ పెనుకుల గట్టన్న, మూడో వార్డ్ మెంబర్ బొచ్చుఅర్చన, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నేర్పాటి జంపయ్య,సీనియర్ నాయకులు పెద్ద మొగిలి,మస్ అన్నపూర్ణ,కటిక అనిల్ ,పసరగొండ శ్రీను,బొచ్చు లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ క్రీడా సమ్మేళనం..పాల్గొన్న యువత..

***భూపాలపల్లి రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:*** భూపాలపల్లి మున్సిపాలిటీ సుభాష్ కాలనీ 2026 ఆత్మీయ క్రీడా సమ్మేళనంలో భాగంగా రెండు రోజులపాటు సుమారు 100 మంది క్రికెట్ క్రీడాకారులు ప్రతి సంవత్సరం లాగానే సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో ఆత్మీయ క్రీడా సమ్మేళనంలో పాల్గొని విజయవంతంగా ముగించుకున్నారు సుమారు 100 మంది క్రీడాకారులు ఆరు టీములుగా పాల్గొని స్నేహభావంతో క్రికెట్ ఆడి వారి యొక్క అన్యోన్యతను పంచుకొని ఘనంగా క్రీడలు ముగించుకున్నారు మొత్తం 6 టీములు మహానీయుల పేర్లతో టీములు సెలెక్ట్ చేసుకుని వందమంది క్రీడాకారులు రెండు రోజులు క్రికెట్ ఆడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు..



# బయ్యారంలో బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకాల జోరు

## -గుడుంబాకు బానిసవుతున్న యువత

బయ్యారం, జనవరి11, ప్రభాతవార్త:





బయ్యారం మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండలవ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు వెలసి పేద ప్రజలకు మద్యంను ఎం.ఆర్.పి ధర కంటే ఎక్కువకు విక్రయిస్తూ ప్రజల జేబుకు చిల్లు వేస్తున్నారు. మండలంలోని మూడు ప్రధాన వైన్స్ దుకాణాల నుండి ప్రైవేట్ వాహనాలలో మద్యం గ్రామాలకు సరఫరా అవుతుందని బెల్ట్ షాపుల్లో మద్యం అధిక ధరలకు విక్రయాలు సాగుతున్నట్లు మందుబాబులో ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతినడానికి బెల్ట్‌షాపులు కారణం అవుతున్నాయని తక్షణమే వాటిని ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలవ్యాప్తంగా గ్రామాల్లో గుడుంబా తయారిదారులు కిక్కికోసం మత్తు పానియాలు కలిపి పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మద్యం సేవించి అనారోగ్యం పాలైన అనేక మంది మరణిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బయ్యారం మండలంలోని గ్రామ, వీదులలో వెలసిని బెల్ట్ దుకాణాలను ఎత్తివేయాలని, గుడుంబా రహిత గ్రామాలన తయారు చేయాలని ప్రజలు అబ్కారిశాఖను కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో బెల్ట్ షాపులు, గుడుంబా దుకాణాలు నడుపడం వలన యువత గుడుంబా మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే అబ్కారిశాఖ అధికారులు బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకందారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

బయ్యారం, జనవరి11, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద సిసి రోడ్డు పనులకు రూ10లక్షల 80వేలు మంజూరు అయినట్లు కొత్తపేట-గంధంపల్లి సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ తెలిపారు. ఆదివారం గ్రామంలోని సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు స్వరూప, సాయికృష్ణ, వట్టం పటేల్, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బయ్యారంలో బిటి రహదారి మరమ్మత్తులపై హర్షం

బయ్యారం, జనవరి11, ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో నిధుల కొరతతో రోడ్లు మరామత్తులకు నోచుకోలేదు. పెద్దపెద్ద గుంతలతో ప్రయాణానికి ఇబ్బందులు పడడంతో పలువురు ప్రమాదాలకు గురైయ్యారు. కొత్త సర్పంచ్‌గా గుగులోతు శాంతికిషన్‌నాయక్ బాధ్యతలు చేపట్టడంతో గ్రామంలోని గుంతలు పడిన రామాలయం రోడ్డు, ఇతర బీటి రోడ్లకు మరామత్తులు చేశారు. ఈ నేపథ్యంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతి ప్రత్యేక చొరవతో రోడ్లు మరామత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవడంతో గ్రామపంచాయతీ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవం

గార్ల, జనవరి11, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో లక్ష్మినారాయణ స్వామి, గోదాదేవి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవంలో భాగంగా ప్రతి ఏటా ఆనవాయితీగా ఆదివారం స్వామివారి అమ్మవార్లకు వంశపారపర్య అర్చకులు కాండూరి లక్ష్మినారాయణ చార్యులు వేదమంత్రాల ఉచ్చరణతో పంచామృతాలతో అభిషేకం జరిపించి పట్టువస్త్రాల సమర్పించి గజమాలలతో వైభవంగా అలంకరించారు. భూ, నీల, సమేత శ్రీలక్ష్మినారాయణ స్వామికి భక్తులు ఇరుకుల్ల సాయి మనోజ్ మనోజ్‌కుమార్-హర్ష దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కుడారై మహోత్సవంలో కూర్చున్నారు. అర్చకులు వేదమంత్రోత్సరణాలు, సన్నాయి మేళ తాలల నడుమ స్వామి వారికి, అమ్మవారికి లక్ష్మి సహాస్రనామ, లక్ష్మి అష్టోత్తర, గోదా అష్టోత్తర, శతనామార్చనాలు చేసి శ్రీకారంలో గంగాలములు ఉంచారు. అనంతరం దివ్య పాయసాన్ని భక్తులు గోవింద నామస్మరణలచే భక్తిగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి

చిన్నగూడూరు, జనవరి11, ప్రభాతవార్త:



మండలకేంద్రం నుండి పగిడిపల్లి, గుండుంరాజుపల్లికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారిందని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుండి మురళి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రం నుండి పగిడిపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిచెట్లు అధికంగా మొలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధసిరి వెంకన్న, దుండి మల్లయ్య, వీరన్న, యాదగిరి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## క్రీడలు సమైక్యతకు చిహ్నం

మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త:



కులమత ప్రాంతాలకు అతీతంగా నిర్వహించే క్రీడాపోటీలు సమైక్యతకు చిహ్నం లాంటివని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిపిఎం ఐద్వా ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పట్టణంలోని 29వ వార్డులో గుమ్మనూరు 1,2,3 సిపిఎం శాఖల నేతృత్వంలో సూర్ణపు సావిత్రమ్మ కుటుంబ సభ్యులు సూర్ణపు స్వప్న, సూర్ణపు స్వరాజ్యంల సహకారంతో కబడ్డి, ముగ్గుల పోటీలు నిర్వహించగా సాదుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల ముగ్గులతో అలంకరించడం ఈ ప్రాంత ప్రత్యేకత అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ కబడ్డీ క్రీడా పోటీల్లో 14పురుష టీమ్‌లు, నాలుగు మహిళా టీమ్‌లు పాల్గొన్నాయని, ముగ్గుల పోటీల్లో 150మంది పాల్గొన్నారని తెలిపారు. కబడ్డీలో గెలుపొందని టీమ్‌కు మొదటి బహుమతి 5వేలు, రెండో బహుమతి 4వేలు, మూడవ బహుమతి 3వేలు లతో పాటు షీల్డ్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, రాజన్న, నరేష్, హరిబాబు, ప్రశాంత్, కుమార్, సురేందర్, కిరణ్, రాజు, జంపయ్య పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా కమలాకర్

చిన్నగూడూరు, జనవరి11, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్‌ను రంగారెడ్డి జిల్లాలో జరిగిన సర్పంచ్‌ల చైతన్య సదస్సులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ పంచాయతీరాజ్ సర్పంచ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. గునిగంటి కమలాకర్ డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ 2018లో జెడ్పిటిసిగా పోటీ చేసి ఓటమి పాలైనా ప్రతిపక్షంలో ఉంటూ చిన్నగూడూరు మండల అభివృద్ధికై నిరంతరం పోరాటం సాగించారు. అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిగా ఆయనను ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా నియమించడం ప్రాధాన్యతున సంతరించుకుంది. ఇదేరీతిలో మరెన్నో పదవులు అధిరోహించాలని గ్రామ, మండల ప్రజలు కోరుకుంటున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డికి, ఇతర సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పనిచేస్తానని కమలాకర్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు సహాయం

రామగిరి, ప్రభాతవార్త:

కమాన్‌పూర్ మండలంలోని బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆదివారం సహాయం అందజేశారు. నాగారం గ్రామ పంచాయతీ లింగాలకు చెందిన గుర్రం రమేష్ గౌడ్ కాన్సర్‌తో బాధ పడుతుండగా అతన్ని పరామర్శించి, 25 కిలోల బియఅయ్యం, నిత్యవసర సరుకులు, రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిది ఓల్డ్ అంబేద్కర్ కాలనీకి చెందిన చిప్పకుర్తి పోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, సాగి ఉపేందర్ రావు, మల్యాల కుమార్, పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, తాళ్ల కనకయ్య, కొంపెల్లి తిరుపతి, తూముల వెంకటేష్, కాంపెల్లి శశి, చిప్పకుర్తి శివలింగం, హర్షవర్ధన్, ఇరుగురాల రమేష్, లక్ష్మన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలకు ప్రత్యేక రిజర్వేషన్ లు ఏర్పాటు చేయాలి....

***తొర్రూరు జనవరి 11 ప్రభాతవా***

ఓసీలకు విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీ ఎస్సీ ఎస్టీల మాదిరిగా ప్రత్యేక రిజర్వేషన్ లు ఏర్పాటు చేయాలని తొర్రూరు ఓసి జేఏసీ బాధ్యుడు ముద్దం విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు మండలంలోని ఓసిలు ప్రత్యేక వాహనాల్లో భారీగా






తరలి వెళ్లార... ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని,ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు.సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫతేపురం సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి,నాయకులు ప్రొద్దుటూరి గౌరీ శంకర్,మచ్చ సురేష్, లేగల వెంకట్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,జక్కుల రామ్ రెడ్డి,అనుమాండ్ల సుధాకర్ రెడ్డి , సోమిరెడ్డి,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సింహగర్జన సభకు తరలివెళ్ళిన నాయకులు

***ఇనుగుర్తి, జనవరి 11, ప్రభాతవా***

జ్యాతీయ మరియు రాష్ట్రాల స్థాయిలో ఓసీ కమీషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ మరియు మరికొన్ని ఓసీల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా వరంగల్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం లో ఆదివారం నాడు తలపెట్టిన ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభకు ఇనుగుర్తి మండల కేంద్రం నుండి ఓసీ సంఘాల నాయకులు, ఓసీ జేఏసీ బాధ్యులు తరలివెళ్ళారు. పెద్ద బస్టాండ్ సెంటర్ వద్దనున్న ఓసీజేఏసీ జెండా గద్దె వద్ద నినాదాలు చేస్తూ.. సమావేశానికి తరలివెళ్ళారు. ఓసీ జేఏసీ నాయకులు గంజి వీరేందర్ రెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, వజినెపల్లి శ్రీధర్, పరుపాటి వెంకట్ రెడ్డి, బొబ్బిలి మల్లారెడ్డి, గంజి తిరుపతి రెడ్డి, కొడకండ్ల నరేందర్ రెడ్డి, గంజి యాకూబ్ రెడ్డి, అనుమాండ్ల రవీందర్ రెడ్డి, అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, అచ్చిరెడ్డి తదితరులు వెళ్ళారు.




## దుగ్యాల సేవలు చిరస్మరణీయం...

***తొర్రూరు జనవరి 11 ప్రభాతవా***

మ్తాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని



విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బీఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి)శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడనీ పాత చెన్నూరు, ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు,గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు.ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, తాళ్ల పెల్లి బిక్షపతి గౌడ్, మంగళపల్లి యాకయ్య, కృష్ణ, రాజు, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి వెళ్ళేవారు అప్రమత్తంగా ఉండాలి

***ఇనుగుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:***

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తమ స్వగ్రామాలకు బంధువులు ఇళ్ళకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించాలని ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్ లు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మీడియాతో మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్సై హెచ్చరించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని మండలంలో చోరీల నియంత్రణకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. వీలైన వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలని, విలువైన వస్తువులను బైక్ లు, కార్ల డిక్కీలలో వదిలి వేయొద్దన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచకూడదని, తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలని, బంగారు నగలు, నగదు బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయవద్దని, అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మన ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.






## లాల్ బహదూర్ శాస్త్రి సేవలు మరువలేనివి

***ఇనుగుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:***

దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్ అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాస్త్రి వర్ధంతిని గ్రామంలో ఘనంగా నిర్వహించారు.



గ్రామపంచాయతీ ఆవరణలోని శాస్త్రి విగ్రహానికి సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్, సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్నతో పాటు వివిధ పార్టీల నాయకులు, సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ,"జై జవాన్-జై కిసాన్" నినాదంతో దేశ ప్రజలను చైతన్యపరిచి, యుద్ధ సమయంలో ధైర్యసాహసోపేతమైన వ్యూహాలతో దేశాన్ని నడిపించిన మహానేత శాస్త్రి అని కొనియాడారు. నిరాడంబర జీవనం గడుపుతూ భారత ప్రధానిగా సేవలందించిన ఆయన ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయుడన్నారు. శాస్త్రి చూపిన విలువలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, బూర ఇస్తారి, దేవులపల్లి వెంకన్న, రామ్ సలీం, నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి, దార్ల రామ్మూర్తి, చిన్నాల కట్టయ్య యాదవ్, పప్పుల వెంకన్న (టీచర్), దుంపల సందీప్, గడ్డం వెంకన్న, వల్లంల మురళి, డా. వెంకటేశ్వర్లు, గాడుదల రాజాలు, ఉమ్మగాని మధు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

### ఈ నెల 13 వరకు నిర్వహణ

***ఇనుగుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:***

ఇనుగుర్తి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఇనుగుర్తి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ఆదివారం స్థానిక హైస్కూల్లో ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచి తమ్ముడపల్లి కుమార్, గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల బాధ్యులు వద్దిరాజు దేవేందర్ తదితరులతో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు జాతీయ భావంతోపాటు ఐకమత్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. దేశీయ క్రీడ ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహిస్తుండడం పట్ల వారు కబడ్డి అసోసియేషన్ ను అభినందించారు. యువత క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, అసోసియేషన్ ఆర్గనైజర్స్ తమ్ముడపల్లి భరత్, పవన్, రాజేష్, గాడుదుల గణేష్, నాయకులు వద్దిరాజు పెద్ద వెంకన్న, చిన్నాల కట్టయ్య యాదవ్, వల్లంల మురళి, పప్పుల వెంకన్న, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, వార్డు సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## నాయకపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

*గూడూరు, జనవరి 11, (ప్రభాతవార్త)*

మండలంలోని నాయకపల్లి గ్రామంలో అక్కడి క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్స్ ను ఆదివారం ప్రారంభించారు. ఆ గ్రామంలోని క్రీడా మైదానంలో ఈ క్రికెట్ క్రీడోత్సవాలను సర్పంచ్ గుండెల వీరన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో క్రీడోత్సవాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. వివిధ ప్రాంతాల నుండి 25 టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నిర్వహణకు సహకారమందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల కుమారస్వామి, క్రికెట్ కమిటీ అధ్యక్షుడు సొల్లేటి భిక్షపతి, బొబ్బ శ్రీనివాస్‌రెడ్డి, సొల్లేటి లక్ష్మీనారాయణ, మాదవపెద్ది సురేష్‌రెడ్డి, రఘురాం, విక్రమ్, రాజు, మురళి పాల్గొన్నారు.

## గూడూరులో వడ్డె ఓబన్న జయంతి

*గూడూరు, జనవరి 11, (ప్రభాతవార్త)*

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని మండల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెర సంఘం



జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి సంపత్, మండల అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్, కార్యదర్శి సూర గంగయ్యలతో పాటు వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, శ్రీనివాస్, యాకయ్య, సూరయ్య, సాంబయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇదే కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునిత, ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొని వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రతి విద్యార్థి సేవా గుణం అలవరచుకోవాలి

*గూడూరు, జనవరి 11, (ప్రభాతవార్త)*

ప్రతి విద్యార్థి సేవా గుణం పెంపొందించుకోవాలని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని కెయుసి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి నారాయణ అన్నారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మట్టెవాడ గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. గ్రామపంచాయతి పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో ఆరు రోజులుగా విద్యార్థులు తమ సేవ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవికుమార్, చిట్టిబాబు పాల్గొన్నారు.

## లైబ్రరీ సైన్స్‌తో విస్తృత ఉద్యోగావకాశాలు

### - కెయు రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 (ప్రభాతవార్త) :*

కెయు దూరవిద్యాకేంద్రంలో ఆదివారం బిఎల్ఐ ఎస్సీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ. బి.సురేష్‌లాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న



రిజిస్ట్రార్ రాంచంద్రం మాట్లాడుతూ లైబ్రరీ సైన్స్ కోర్సులు చేసిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో మంచి ఉద్యోగ అవకాశా లున్నాయని వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ. సురేష్‌లాల్ మాట్లాడుతూ గ్రంథాలయ కోర్సులు ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని, వారికి పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా. బి.రాధికారాణి, కౌన్సిలర్లు డా. ఎం.అంజయ్య, వి.కృష్ణమాచార్య, డా.కె ఇంద్రసేనారెడ్డి, డా.నిరంజన్, డా. జగదీష్ ఇతరులు ప్రసంగించి విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎస్.శివాజీ గౌడ్, జార్జ్, అశోక్, క్రాంతి, మంజుల, రాధిక, లావణ్య, రామ దేవి పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు

*తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త)*

భారత గడ్డపై సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జనవరి 18న జరిగే సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కార్యదర్శి గోను రమేష్, నల్లమోతు నరసింహారావుతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ పేదోడి జెండాగా ఈ పార్టీ ఆవిర్భవించిందని, అలాంటి జెండాను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, 5 లక్షల మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొననున్నారని, అంతే గాక 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు కానుండగా 10 వేల మందితో, రెండు వాలంటర్లతో కవాతు ఉండబోతుందని, చరిత్రలో సిపిఐ సువర్ణక్షరాలతో మిగిలిపోయే సభలా నిలవనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రమేష్, పఠాన్ జాన్‌బాష పాల్గొన్నారు.

## మహిళలకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం

*గూడూరు, జనవరి 11, (ప్రభాతవార్త)*

మహిళలకు సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, జగన్నాయకులగూడెం సర్పంచ్ సోలం రాధసాగర్ అన్నారు. గ్రామపంచాయతి పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలను కూడా వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తాటి శ్రీను, కోరం రమేష్, పెనక కాంతారావు, వినోద్, విఓఎ రజిత, ఆశ వర్కర్ స్వర్ణ పాల్గొన్నారు.






## మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని కి ఘన సన్మానం.

*కారేపల్లి, జనవరి 11, (ప్రభాతవార్త)*

ఐదు సంవత్సరాలుగా సింగరేణి సొసైటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టి రైతుల ప్రయోజనాలకు ఎన్నో సంస్కరణలు ప్రతిపాదించడంతోపాటు సొసైటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో స్థానిక గ్రామస్తులు



రైతులు ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్తేసింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన దుగ్గి నేని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాలు కారేపల్లి సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించారు. గత 15 రోజుల క్రితం పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, నూతన పాలకమండలి, పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గ్రామస్తులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో ఎనలేని సేవ చేశారని ఆయన ఇంకా ముందు ముందు అత్యున్నతమైన పదవులు పొంది, ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన పాలక మండలి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో సంక్రాంతి సంబరాలు.

### భోగి మంటల తో పండగ సందడి

*కారేపల్లి, జనవరి 11, (ప్రభాతవార్త)*

నేడు ఆచార సాంప్రదాయ వ్యవహారాలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించాలని క్రమంలో గ్రామస్తులు ఐక్యంగా సంక్రాంతి సంబరాలు వేడుకలు నిర్వహించి గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితేసింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఎర్రబోడు గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా భోగి మంటలు వేసి గ్రామంలో చెడు పోయి అంతా కొత్త పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా మణులు, యువత పాల్గొని ముగ్గులు వేశారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలని,ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా చెడును పారదోలి అంతా శుభాలు జరగాలని భోగిమంటలేస్తాము, రంగురంగుల రంగవల్లులతో ఇండ్ల ముందు ముగ్గులు వేసుకొని అంతా శుభాలు జరగాలని భగవంతుని కోరుకుంటాము. ఈ సాంప్రదాయాన్ని సంస్కృతులను పెద్దలు మనకు ఇచ్చిన వరంలా భావించి అందరము కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని వారన్నారు. ఈ కొత్త పాలక మండలి గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, గ్రామ పెద్దలు, యువతీ,యువకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంది

### వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెండు జిల్లాను కలిపి వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేయాలిపౌర సంఘాల



**డిమాండ్ జనవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఖాజీపేట, హనుమకొండ, వరంగల్ ట్రైసిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి హైదరాబాదు నగరానికి సమాంతరంగా అభివృద్ధి చేయాలనే డిమాండ్ తో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్, పౌర సంఘాలు సమిష్టిగా ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్క్ వద్ద ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించిన నిరసన దీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాజకీయ స్వార్థంతో ఆరు ముక్కలైన వరంగల్ ఉమ్మడి జిల్లాను బాగు చేయడం కోసం జరుగుతున్న ఉద్యమానికి తన మద్దతు ఉంటుందని అన్నారు. అశాస్త్రీయ జిల్లాల విభజనతో వరంగల్ మహా నగరాన్ని ముక్కలు చేసి ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేశారని ఆయన అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల అభివృద్ధిని అడ్డుకునే విధంగా జిల్లాల విభజన జరిగిందనీ, ఇష్టాతి రీతిన విభజన చేసిన జిల్లాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన ఉందని, వరంగల్, హనుమకొండ జిల్లాల సమస్యల గురించి కూడా ముఖ్యమంత్రి కి పూర్తి అవగాహన ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వరంగల్ కు పూర్వ వైభవం తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి (ఫోన్ ద్వారా సందేశం), మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వరరావు, సిపిఎం నాయకులు చుక్కయ్య ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రావు, అమరేందర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటరెడ్డి లు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు పలికి మాట్లాడారు. వరంగల్ నగర చైతన్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి, నాయకుల వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాల కొరకు చారిత్రక, సాంస్కృతిక నగరాన్ని రెండు ముక్కలుగా చేశారని అన్నారు. ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలికిన ప్రజల మనోభావాలకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం హనుమకొండ వరంగల్ జిల్లాలను వరంగల్ ఒకే జిల్లాగా ప్రకటించడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని, వరంగల్ నగరాన్ని హైదరాబాద్ నగరానికి సమాంతరంగా అభివృద్ధి చెందడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఉన్నందున ఫోన్ ద్వారా దీక్షలో కూర్చున్న వారికి తమ సంపూర్ణ మద్దతు పలికారు. . ఈ దీక్షలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వివిధ సంఘాల నాయకులు బాబురావు, మల్లారెడ్డి, చాపర్తి కుమార్ గాద్గే, సోమిడి శ్రీనివాస్, గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారిణి రహేమున్నీసా బేగం, కేయూ ప్రొఫెసర్లు కిష్టయ్య, శోభ, సదానందం, రవీందర్, రేగూరి రామిరెడ్డి, ఎర్రగట్టు స్వామి, సంఘని మల్లేశ్వర్, రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెవిద్యుత్ బిల్లు వెనక్కి తీసుకోవాలి

### వీబీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**జనవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు విడనాడాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో “కార్మిక,కర్షక పోరుయాత్ర“ జీపుజాతా ను నక్కల గుట్టలోని కాళోజి విగ్రహం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే సీడ్ బిల్లు (విత్తన బిల్లు) ముసాయిదాను, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, జిఆర్ఎంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న దేశవ్యాప్తంగా అన్నిగ్రామాల్లో, మండలాల్లో ఆందోళనలు జయప్రదం చేయాలని, కార్మిక సంఘాలను అరికట్టడానికి, కార్మిక వర్గ ఉద్యమాన్ని నియంత్రించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం రూపొందించిందనీ లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ఆమోదించినప్పటి నుండి దేశ కార్మికులు ఐదు భారీ సార్వత్రిక సమ్మెలను నిర్వహించారు. 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెతో పాలక వర్గానికి గట్టి సందేశం ఇవ్వాలి” అని అన్నారు. అన్ని వ్యూహాత్మక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, దేశీయ, విదేశీ బడా కార్పొరేట్‌లకు విక్రయించే ఎజెండాను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తోందని. తద్వారా స్వదేశీ పారిశ్రామిక వృద్ధి, స్వావలంబన, ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు.వ్యవసాయ కార్మిక



సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యం చుక్కయ్య మాట్లాడుతూ దేశంలో సగటు సామాన్యుల పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుందని ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని వారు అన్నారు..విద్య, ఆరోగ్యం వ్యాపారీకరణతో ఆ ఖర్చులను సామాన్యులు భరించలేకపోతున్నారు” అని పేర్కొన్నారు. బిజెపి విధానాలు బడా కార్పొరేట్ శక్తులకు సంపన్నులకు అనుకూలంగా ఉంటున్నాయని దేశ సహజ వనరులను ఆదాని అంబానీలకు కట్టబెట్టేందుకు భారత కార్మిక వర్గ శ్రమను దోచడం కోసం చట్టాలలో మార్పులు తీసుకొస్తున్నారని వారు విమర్శించారు. కార్మికులను కర్షకులను వ్యవసాయ కూలీలను చైతన్యం చేయడం కోసం అనుమకొండ జిల్లాలో రెండు రోజులపాటు జీపు జాత నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, సిఐటియు నాయకులు బోట్ల చక్రపాణి, మెట్టు రవి, పుల్ల అశోక్, బొల్లారపు, సంపత్, ఎన్ రజిత, కారు ఉపేందర్,వేలు రజిత, రాఘవులు లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## కాజీపేటలో ప్రారంభమైన 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు

**కాజిపేట్ మండల్ జనవరి11(ప్రభాతవార్త)**

58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు ఆదివారం ఉదయం10 గంటల నుండి తెలంగాణలోని కాజీపేట రైల్వే స్టేడియంలో,ప్రారంభమయ్యాయి,కాజీపేట రైల్వే స్టేడియం, వరంగల్, తెలంగాణ,





పురుషులు,మహిళల జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీలు జనవరి 15,2026 వరకు జరుగుతాయి,ఇందులో 76 జట్లు పాల్గొంటున్నాయి.ఈ పోటీలను ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌరసరఫరాలు, సాగునీటి పారుదల శాఖ మంత్రి,ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి, ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా.రాఘవ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**ధర్మసాగర్ జనవరి 10( ప్రభాతవార్త):**



కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు,వ్యవసాయ కూలీ,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగట్టాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుక్కయ్య ఆరోపించారు. లేబర్ కోడ్స్, విబి రామ్ జి చట్టం,జాతీయ విత్తన,విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జీపు జాత కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఆదివారం మండలాన్ని సందర్శించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కొత్త చట్టాలను తీసుకురావడం సరి అయింది కాదని మండిపడ్డారు. వందరోజుల ఉపాధి హామీ పనిని ఇవ్వడమే లేదని, వికసిత్ భారత్ జి రామ్ జి పేరున 150 రోజులు పని దినాలను అందిస్తామని మాయ మాటలు చెప్పడం హేయమైన చర్య అని ఎద్దేవ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మహిళ నాయకురాలు నిడికొండ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్కలో కొలువైయున్న వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కూడరై పూజలు

**కాజిపేట్ మండల్ జనవరి11(ప్రభాతవార్త)**

స్వయంభు శ్రీ శ్వేతార్కగణపతి దేవాలయం లో కొలువు తీరిన శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో గత 25 రోజుల నుండి జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆదివారం 7 గంటలకు కుడారై ఉత్సవమును వైభవంగా జరిగాయి. దేవాలయ చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో అయిన వాళ్ళు రాధాకృష్ణ శర్మ సాయికృష్ణశర్మల నిర్వహణలో ధనుర్మాస ఉత్సవాల్లో 25వ పాశురములో తెలిపిన ప్రకారంగా 108దొప్పలలో ప్రత్యేకంగా తయారు చేసిన కుడారై (గూడారపుపొంగలి) నివేదన చేసి తిరుప్పావై పాశుర సేవలు విష్ణు సహస్రనామాలు గోవింద నామాలతో ప్రత్యేక పూజలు మహా నివేదన విశేష హారతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ధనుర్మాస ఇంచార్జ్ హరిపురం రవీంద్రనాథ్ సునంద దంపతులు పాల్గొన్నారు. దేవాలయ కార్యకర్తలు శ్రీనమ్మ,సుజాత,ఉమ, రాజకుమార్, కల్పన, అరుణ,గాయత్రి,శ్రీజ,,రాజిరెడ్డి, తుమ్మశ్రీనివాస్,అరుణ్ రెడ్డి, సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారికి గోవింద నామములు విష్ణు సహస్రనామ పారాయణము సామూహికంగా జరిపారు. ఈరోజు విశేషంగా శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక తులసిమాలలతో అలంకారం చేశారు.హరిస్వామి దేవాలయం అర్చకులు ఆనంద్ త్రిపాటి, మనోజ్, రోహిత్, శివం భక్తులకు అర్చనాదులు అష్టోత్తర పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమ పూజా నిర్వహణ టంటం.దయాకరస్వామి ఆధ్వర్యంలో జరిగాయి.

## ల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేయనున్న ఎమ్మెల్యే



**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 11**

రాయపర్తి మండలంలోని రైతు వేదిక వద్దకు రేపు ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు కల్యాణ లక్ష్మి మ్ర షాది ముబారక్ చెక్కుల్ని లబ్ధిదారులకు, అందజేయనున్నారు. పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు.